ప్రజాజ్యోతి

ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

మంగళవారం 16-12-2025 | పేజీలు: 16



# మూడవ విడత ఎన్నికల విధులు నిర్వహించే అధికారుల రాండమైజేషన్ పూర్తి

**నిర్మల్, డిసెంబర్ 15 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సోమవారం సాయంత్రం ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశారు. మూడవ విడతలో గ్రామ పంచాయతీ ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు రాండమైజేషన్ మండలాల వారిగా నిర్వహించారు. ఈ రాండమైజేషన్ ప్రక్రియలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. రాండమైజేషన్ ప్రక్రియ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాల్లో ఎన్నికల విధులు నిర్వహించేందుకు సరిపడినంత మంది ఆర్వో, ఓఆర్వోలను నియమించనున్నారు. ఎన్నికల నిర్వహణకు సిబ్బంది అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. అవసరానికి 20 శాతం అదనంగా అధికారులను నియమించుకున్నట్లు పేర్కొన్నారు. దీనిద్వారా ఎన్నికల నిర్వహణలో అధికారుల కొరత తలెత్తకుండా ఉంటుందని అన్నారు. అధికారులతో మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ ఎన్నికల మొదటి రెండు దశలను అధికారుల సమన్వయంతో పకడ్బందీగా పూర్తి చేశామని, మూడవ దశ ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. మూడవ దశ ఎన్నికల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేశామని వివరించారు. ఈ రాండమైజేషన్ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, డిపిఓ శ్రీనివాస్, డిఈఓ భోజన్న, జెడ్పి సీఈఓ శంకర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గెలిచిన సర్పంచ్ భర్తపై కత్తితో దాడికి యత్నం

ఆసిఫాబాద్ : పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన, ఓడిన సర్పంచులు ఒకరిపై ఒకరు కత్తులు దూసుకుంటున్నారు. కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలంలో సర్పంచ్‌గా గెలిచిన ఒకరు ఓడిన వ్యక్తి కుటుంబంపై ట్రాక్టర్‌తో దాడి చేయగా ఆసిఫాబాద్ జిల్లాలో ఓడిన అభ్యర్థి గెలిచిన అభ్యర్థిపై కత్తితో దాడికి యత్నించారు. సిర్పూర్( టి ) మండలంలోని ఇటుకల పహాడ్ గ్రామంలో నిన్న జరిగిన రెండో విడత సర్పంచ్ ఎన్నికల్లో బీజేపీ మద్దతుదారురాలు వడాయి తానుబాయి గెలుపొందారు. ఇక్కడ ఇండిపెండెంట్‌గా పోటీ చేసి ఓడిపోయిన నారా బాయి భర్త భీం రావు సోమవారం గెలిచిన సర్పంచ్ భర్త పోశెట్టిపై పొడవాటి కత్తితో దాడికి యత్నించాడు. దీంతో కుటుంబ సభ్యులు ఎదురించి భీంరావును పట్టుకుని ఇంటి ముందు తాడుతో కట్టేశారు. అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు అతన్ని అదుపులో తీసుకున్నారు.



# అనుమతుల వెనుక.. అక్రమాలు!

- కమిషనర్, టీపీఓ సార్లూ.. ఈ నిర్మాణం సక్రమమేనా?
- మంచిర్యాల నడిబొడ్డున యథేచ్ఛగా బహుళ అంతస్తుల నిర్మాణం
- గుడ్లప్పగించి చూస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారి
- దాటవేసే ధోరణిలో మున్సిపల్ కమిషనర్
- నాలా ఆక్రమించి నిర్మాణం
- సెట్ బ్యాక్ లేకున్నా.. అధికారులను సెట్ చేసుకున్నారా?
- వారి అండదండలతోనే చకచకా పనులు
- అటువైపు చూడకపోవడంలో మతలబు ఏమిటో?




మంచిర్యాల జిల్లా కేంద్రంలోని నడిబొడ్డున బహుళ అంతస్తుల నిర్మాణ పనులు చకచకా సాగుతున్నాయి. అనుమతులకు అనుగుణంగా కాకుండా నాలాను ఆక్రమించి దర్జాగా భవనాన్ని నిర్మిస్తున్నారు. గ్రౌండ్ ఫ్లోర్‌ను పక్కనపెడితే.. ఐదంతస్తులు దాటి నిర్మాణం చేపట్టారు. ఇక్కడ మరొక ట్విస్ట్ ఏమిటంటే.. ఎలాంటి సెట్‌బ్యాక్ లేకున్నా.. కార్పొరేషన్ అధికారులను అంతర్గతంగా సెట్ చేసుకుని నిర్మించారని తెలుస్తోంది. ఎమ్మార్వో కార్యాలయం ఎదుటే అక్రమ నిర్మాణం కొనసాగుతున్నా.. బల్దియా అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. ఇక్కడ కార్పొరేషన్ అనుమతులను గాలికి వదిలేయడం ఒక ఎత్తయితే.. డ్రైనేజీ నాలాను ఆక్రమించడం మరొక ఎత్తు. అయితే అధికారులు వీటన్నింటిని పక్కనపెట్టి ఆశించిన మేరకు తృణమో.. ఫలమో... అందుకుని చూసీచూడనట్లు వదిలేస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

మంచిర్యాల ప్రజా జ్యోతి

10లో

# నేటితో ధనుర్మాసం ప్రారంభం

మామడ డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి): ధనుర్మాసం విశిష్టమైన మాసం. కాలాన్ని కొలిచేందుకు చాంద్రమాన, సౌరమానాలు అతి ముఖ్యమైనవి. చంద్రుడు ఏ నక్షత్రంలో ఉంటే దాన్ని బట్టి చాంద్రమానం లెక్కిస్తారు. అలాగే సూర్యుడు ఒక్కో రాశిలో ప్రవేశించడాన్ని బట్టి సౌరమానాన్ని లెక్కిస్తారు. సూర్యుడు ధనస్సు రాశిలో ప్రవేశించిన సమయం ధనుస్సంక్రమణంగా పేర్కొంటారు. అలాగే ధనస్సు రాశిలో సూర్యుడు ఉండే కాలాన్ని ధనుర్మాసం అంటారు. మానవులకు ఒక సంవత్సరం అయితే దేవతలకు ఒక రోజు అంటారు. సంక్రాంతి పండుగకి ఒక నెల ముందు నుంచి ధనుర్మాసం ప్రారంభమవుతుంది. సూర్యుడు ధనుస్సు రాశిలోకి ప్రవేశించడంతో ఈ ధనుర్మాసం మొదలవుతుంది. తిరిగి సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించే సంక్రాంతి రోజుతో ఈ ధనుర్మాసం ముగుస్తుంది. ధనుర్మాసం ప్రారంభాన్నే పల్లెటూర్లలో పండుగ నెల పెట్టడం అంటారు. భక్తవత్సలుడైన శ్రీమహావిష్ణువుకు అత్యంత ప్రీతికమైన మాసం ఈ ధనుర్మాసం. అలాగే.. కురువృద్ధుడు భీష్ముడు అంపశయ్యపై ఉండి ఉత్తరాయణ పుణ్యకాలం వచ్చే వరకు ఆగి ఉత్తరాయణ పుణ్యకాలం వచ్చిన తర్వాతే మరణించిన విషయం తెలిసిందే.

### ధనుర్మాసం 2025 ప్రారంభం - ముగింపు

ధనుర్మాసం కూడా విశేషమైన ఆధ్యాత్మిక ప్రయోజనాలు కలిగిన మాసం. ఈ ఏడాది ధనుర్మాసం 2025 డిసెంబర్ 16వ తేదీ మంగళవారం రోజుతో ప్రారంభమవుతుంది. అనంతరం భోగి పండుగ రోజు అంటే 2026 జనవరి 14వ తేదీతో ముగుస్తుంది. 2026 జనవరి 14వ తేదీన రాత్రి 9.11 గంటల నుంచి మకర సంక్రమణం ప్రారంభమవుతుంది. జనవరి 15వ తేదీన సంక్రాంతి పండుగ రోజు ఉత్తరాయణ పుణ్యకాలం ప్రారంభమవుతుంది. ఈ ధనుర్మాసంలో ఉదయం, సాయంత్రం ఇంటిని శుభ్రం చేసి రెండు పూటలా దీపారాధన చేయడం వల్ల శ్రీమహాలక్ష్మి కరుణా, కటాక్షాలు సిద్ధిస్తాయి అని శాస్త్రవచనం. తెలుగు రాష్ట్రాలలో అయితే ఈ ధనుర్మాసాన్ని పండుగ నెల అని అంటారు.

### శ్రీమహావిష్ణు పూజ - బాలభోగం

ధనుర్మాసం విష్ణు పూజకు అత్యంత విశేషమైనదిగా భావిస్తారు. తిరుమలలో అయితే ఈ ధనుర్మాసం నెల రోజులు కూడా సుప్రభాతం బదులుగా తిరుప్పావై గానం చేస్తారు. అలాగే మిగిలిన విష్ణు ఆలయాల్లో కూడా ఉదయం అర్చనలు చేసి నివేదనలు సమర్పించి వాటిని పిల్లలకు పంచుతారు. ఇలా పిల్లలకు పంచడాన్ని బాలభోగం అంటారు. అలాగే ధనుర్మాసం అనేది దేవతలకు బ్రాహ్మీ ముహూర్తం లాంటిదని పండితులు చెబుతారు. సూర్యుడు ధనుస్సు రాశి నుంచి మకర రాశిలోకి ప్రవేశించే వరకు అంటే సంక్రాంతి పండుగ రోజు ఉత్తరాయణం పెట్టే వరకు




ధనుర్మాసం కొనసాగుతుంది. ఈ నెల రోజుల పాటు విష్ణు ఆలయాల్లో పండుగ వాతావరణం నెలకొని ఉంటుంది. ధనుర్మాసంలో స్నానం, దానం, హోమం, వ్రతం పూజలు చేయడం అత్యంత శుభప్రదం.

### దరిద్రాలను దూరం చేసే లక్ష్మీ పూజ

పవిత్రమైన ధనుర్మాసంలో ఉదయం, సాయంత్రం క్రమం తప్పకుండా దీపారాధన చేయడం వల్ల లక్ష్మీదేవి అనుగ్రహంతో సకల దరిద్రాలన్నీ దూరమవుతాయని విశ్వాసం. ముఖ్యంగా గురువారం, శుక్రవారం రోజుల్లో శ్రీమహావిష్ణువును, లక్ష్మీదేవిని పూజిస్తారు. ధనుర్మాసంలో ప్రతి ఇంటి ముందు తెల్లవారుజామునే అందమైన ముగ్గులు వేసి ఆ ముగ్గు మధ్యలో గొబ్బెమ్మలు, గుమ్మడి పూలు ఉంచి.. వాటిని బియ్యపు పిండి, పసుపు, కుంకుమ, పువ్వులతో అలంకరించి పూజిస్తారు. మహాలక్ష్మీ రూపంలో ఉన్న గొబ్బెమ్మలను పూజించడం వల్ల శుభం కలుగుతుందని నమ్మకం.

### గోదాదేవి, శ్రీ రంగనాథుల కల్యాణం పరమ విశిష్టం

గోదా కళ్యాణం (గోదాదేవి కల్యాణోత్సవం) అనేది వైష్ణవ దేవాలయాల్లో ధనుర్మాసం సమయంలో నిర్వహించబడే అతి ముఖ్యమైన ఆచారం. సాధారణంగా శ్రీ గోదాదేవి మరియు శ్రీ రంగనాథ స్వామి వారి వివాహం ధనుర్మాసం చివరి రోజున జరుగుతుంది. శ్రీమహావిష్ణువు వారి ఆజ్ఞ మేరకు సాక్షాత్తూ శ్రీమహాలక్ష్మి భూలోకంలో గోదాదేవిగా అవతరించినట్లు చెబుతారు. ధనుర్మాస వ్రతాన్ని ఆచరించే వారు గోదాదేవి, శ్రీకృష్ణుడు లేదా శ్రీరంగనాథ స్వామి వారిని పూజించాలి. తిరుప్పావై పాశురాలను రోజుకు ఒక్కటి గానం చేయాలి. స్వామివారికి, అమ్మవారికి పొంగలి నివేదించాలి. ఈ ధనుర్మాసంలో ఒక్కపూట భోజనం, బ్రహ్మచర్యం పాటించడం అత్యంత శ్రేష్ఠం. గోదాదేవి, శ్రీరంగనాథుల కల్యాణం చేయడం పరమ విశిష్టం. మనసు, వాక్కు, శరీరం ఈ త్రికరణాలను అత్యంత పరిశుద్ధంగా ఉంచుకోవాలి.

## అవకాశం ఇస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తా.

### కిరుగుల్ బి గ్రామ సర్పంచ్ అభ్యర్థి పెదకొండ్రు రజిని సుధాకర్ రెడ్డి

బాసర డిసెంబర్ 15 (ప్రజా జ్యోతి) : ఈనెల 17న జరుగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో కిరుగుల్ బి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నాకు సంపూర్ణ మద్దతు ప్రకటించి గ్రామ అభివృద్ధికి సహకరించాలని సర్పంచ్ అభ్యర్థి పెద్ద కొండ్రు రజిని సుధాకర్ రెడ్డి గ్రామ ఓటర్లను అభ్యర్థించారు. తమ గుర్తు కత్తెర గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించినట్లయితే కిరుగుల్ బి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలిపారు. సర్పంచ్ గా విజయం సాధించిన వెంటనే పూర్తి సమయాన్ని గ్రామ అభివృద్ధి కోసం కేటాయిస్తానని పేర్కొన్నారు. ప్రజల కనీస అవసరాలైన త్రాగునీరు డ్రైనేజీ వ్యవస్థ రోడ్లు వీధిలైట్లు ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షిస్తానని తెలిపారు. మీ అమూల్యమైన ఓటును నా యొక్క కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీ తో గెలిపించాలని గ్రామ ప్రజలను ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.






## యూరియా బుకింగ్ కోసం యాప్ వ్యవసాయ అధికారి వసంత్ రావు

లక్ష్మణ చాంద, అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి): రైతులు వానాకాలం పంట కోసం యూరియా కొనుగోళ్ల లో పడ్డ ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఈ యాసంగి పంట కోసం ఎటువంటి ఇబ్బందులు పడవద్దని వ్యవసాయ అధికారి వసంత్ రావు తెలిపారు. ప్రభుత్వం ఒక మొబైల్ యాప్ ప్రవేశ పెట్టిందని అది ఈనెల 20వ తేదీన లాంచ్ చేయ బోతుందని తెలిపారు. కావున రైతులు యూరియా బుకింగ్ ఇంటి నుంచి బుక్ చేసుకునే సదుపాయం కల్పించిందని అన్నారు. పూర్తి వివరాలు రైతులకు త్వరలో అవగాహన కల్పిస్తామని ఆయన తెలిపారు.

## కోనేరు కోనప్ప బలపరిచిన అభ్యర్థి లక్ష్మంపూర్ గ్రామ సర్పంచ్ గా పిప్రే రామ్ దాస్



డిసెంబర్ 15, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రజా జ్యోతి ప్రతినిధి: కొమురం సిర్పూర్ (టి) మండల కేంద్రంలోని లక్ష్మంపూర్ గ్రామ పంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పిప్రే రాందాస్ ఘన విజయం సాధించి సర్పంచ్ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. అనంతరం వారు గెలిపించిన లక్ష్మ పూర్ గ్రామ ప్రజలకు మనస్ఫూర్తిగా కృత జ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో అత్యధిక ఓట్లతో గెలిపించి గ్రామ ప్రజలకు సేవలు అందించే అవకాశం కల్పించారని అన్నారు. సర్పంచ్‌గా గెలుపొందిన లక్ష్మంపూర్ గ్రామసర్పంచ్ పిప్రే రాందాస్ మాట్లాడుతూ.. నన్ను నమ్మి నాపై విశ్వాసంతో గెలిపించి న లక్ష్మంపూర్ గ్రామ ప్రజలు నేను చేస్తున్న సేవలను దృష్టిలో ఉంచు కొని రెండవసారి పట్టం కట్టి సేవ సేవ చేసే భాగ్యాన్ని కల్పించారని అన్నారు. లక్ష్మిపూర్ గ్రామ రూపు రేఖలు మార్చి అభివృద్ధి చేయడా నికి ప్రజల సలహాలు సూచనలు తీసుకొని గ్రామ అభివృద్ధి చేయ దానికి శక్తి వంచనగా పనిచేసి గ్రామ అభివృద్దే ముఖ్య గేయంగా పారదర్శకతతో, జవాబుదారీ తనంతో నిస్వార్థంగా గ్రామ అభివృద్దే లక్ష్యంగా బాధ్యతతో ప్రజలకు అండగా ఉండి సేవలు అందించి ఓటు వేసి గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటానని అన్నారు.

## సిర్పూర్(టి)12వ వార్డ్ సభ్యురాలిగా బోర్కుట్ లలిత వార్డ్ అభివృద్ధే ముఖ్య ధ్యేయం గా పనిచేస్తా

డిసెంబర్ 15, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రజా జ్యోతి ప్రతినిధి : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ పరిధిలోని షేక్ అహ్మద్ 12వ వార్డు సభ్యురాలి గా బోర్కుట్ లలిత ఘనవిజయం 12వ వార్డులో ముగ్గురు పోటీలో ఉండగా బోర్కుట్ లలితకు 211 ఓట్లు రాగా, తన సమీప ప్రత్యర్థి అభ్యర్థికి 144 ఓట్లు మరొకరికి 75 ఓట్లు వచ్చాయని అన్నారు.తన సమీప ప్రత్యర్థి పై 133 ఓట్ల మెజార్టీతో గెలుపొంది 12వ వార్డ్ సభ్య స్థానాన్ని కైవాసం చేసుకు న్నానని అన్నారు. అనంతరం వారు గెలిపించిన వార్డు ప్రజలకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు.తనపై నమ్మకంతో అత్యధిక ఓట్లతో గెలిపించి గ్రామ ప్రజలకు సేవలు అందించే అవకాశం కల్పించారని అన్నారు. అనంతరం 12వ వార్డ్ సభ్యురా లు బోర్కుట్ లలిత మాట్లాడుతు నన్ను నమ్మి నాపై విశ్వాసంతో ఓట్లు వేసి అత్యధిక ఓట్ల మెజార్టీ తో గెలిపించిన వార్డు ప్రజలకు అండగా తోడుగా,ధైర్యంగా ఉండి అనునిత్యం అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని అన్నారు .వార్డులో స్ట్రీట్ లైట్లు కల్పిస్తానని, డ్రైనేజీల సమస్యను పరిష్కరించి సిసి రోడ్ల సౌకర్యం కల్పిస్తానని అన్నారు.

# 3వ విడత పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో 17న సెలవు

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**



**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 15, ప్రజా జ్యోతి:** 2వ సాధారణ పంచాయితీ ఎన్నికలలో భాగంగా ఈ నెల 17వ తేదీన జరగనున్న 3వ విడత పోలింగ్ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో సెలవు ప్రకటించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే తెలిపారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పోలింగ్ జరిగే ప్రాంతాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ సంస్థలకు పోలింగ్ రోజున ప్రభుత్వ సెలవు వర్తిస్తుందని పేర్కొన్నారు. అలాగే తమ ఓటు హక్కును వినియోగించుకోవాలనుకునే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు సేవల అత్యవసరతకు లోబడి ఆ రోజు కార్యాలయానికి ఆలస్యంగా హాజరు కావడం, కార్యాలయం నుంచి ముందుగా వెళ్లడం లేదా తక్కువ వ్యవధి గైర్హాజరు విధానాన్ని వినియోగించుకునే వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణ కోసం వినియోగించే ప్రజా భవనాలు, విద్యా సంస్థల భవనాలు, ఇతర భవనాలకు పోలింగ్ రోజున ప్రభుత్వ సెలవు, పోలింగ్‌కు ముందు రోజు స్థానిక సెలవుగా పరిగణించనున్నట్లు తెలిపారు. ప్రకటించిన ప్రాంతాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు, సంస్థల ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ రోజున స్థానిక సెలవు అమలులో ఉంటుందని స్పష్టం చేశారు. ఎన్నికలు జరుగుతున్న ప్రాంతాల్లోని సంబంధిత అధికారులు, ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు, వ్యాపార, పరిశ్రమల యాజమాన్యాలు తమ ఉద్యోగులు తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకునేలా పైన పేర్కొన్న రోజులను వేతనంతో కూడిన సెలవుగా ప్రకటించాలని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే విజ్ఞప్తి చేశారు.

# పోలంపల్లిలో దర్శనాల ప్రమీలకు గట్టి మద్దతు

**గడపగడపకు కాంగ్రెస్ సేవాదళ్ ప్రచారం- భారీ మెజార్టీ ఖాయం**



**మంచిర్యాల ప్రతినిధి డిసెంబర్ 15 ప్రజా జ్యోతి:** భీమారం మండలం పోలంపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో దర్శనాల ప్రమీల రమేష్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ సేవాదళ్ మందమర్రి పట్టణ అధ్యక్షుడు సోతుకు ఉదయ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు సోదరి తిరుపతి గడపగడపకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలంపల్లి గ్రామ అభివృద్ధికి తన జీవితాన్ని అంకితం చేసిన నాయకుడు దర్శనాల రమేష్ అని స్పష్టం చేశారు. గత మూడు పర్యాయాలుగా సర్పంచ్‌గా కొనసాగిన దర్శనాల రమేష్ పాలనలో గ్రామంలో త్రాగునీరు, సీసీ రోడ్లు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం, వీధిదీపాలు, సంక్షేమ పథకాల అమలు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని గుర్తు చేశారు. మాటలకే పరిమితం కాకుండా పనులతో ప్రజల మన్ననలు పొందిన వ్యక్తి రమేష్ అని పేర్కొన్నారు. ఇప్పుడు అదే అభివృద్ధి బాటను కొనసాగించేందుకు దర్శనాల రమేష్ సతీమణి ప్రమీలను సర్పంచ్‌గా గెలిపించాలని ఉదయ్ కుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు. "పోలంపల్లికి కావలసింది కొత్త ప్రయోగాలు కాదు అనుభవం, నిజాయితీ, అభివృద్ధి నిరంతరం" అంటూ ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. గ్రామ ప్రజలు ఇప్పటికే అభివృద్ధి పాలనను చూసారని, అందుకే ఈసారి కూడా దర్శనాల కుటుంబానికి ఘన విజయం ఖాయమని ప్రచారంలో పాల్గొన్న నాయకులు ధీమా వ్యక్తం చేశారు. పోలంపల్లిలో దర్శనాల ప్రమీల గెలుపు లాంఛనమేనని, భారీ మెజార్టీతో విజయఢంకా మోగుతుందని వారు స్పష్టం చేశారు. దర్శనాల ప్రమీల ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# ప్రజల ఆశీర్వాదంతో మద్దికల్ అభివృద్ధి ఖాయం: పోతెం సమ్మయ్య

**మంచిర్యాల ప్రతినిధి డిసెంబర్ 15 ప్రజాజ్యోతి:** భీమారం మండలం మద్దికల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పోతెం సమ్మయ్య ఎన్నికల ప్రచారాన్ని ఉత్సాహంగా కొనసాగిస్తున్నారు. గ్రామ ప్రజలు ఆశీర్వదించి తనను భారీ మెజారిటీతో గెలిపిస్తే మద్దికల్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మాజీ జిల్లా అధ్యక్షుడు సంఘీ సంతోష్ మైనార్టీ సెల్ మాజీ మండల అధ్యక్షుడు యాకూబ్ ప్రచారంలో పాల్గొని గడపగడపకు ప్రచారంలో భాగంగా గ్రామ సమస్యలను ప్రజల నుంచి ప్రత్యక్షంగా తెలుసుకుంటూ, తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, వీధి దీపాలు, పారిశుధ్యం, పాఠశాలలు, ఆరోగ్య సదుపాయాల మెరుగుదలతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే పోతెం సమ్మయ్య లక్ష్యమని వారు తెలిపారు. ముఖ్యంగా నిర్లక్ష్యానికి గురైన కాలనీల అభివృద్ధి, పేదల సంక్షేమమే తన ప్రథమ ప్రాధాన్యమని స్పష్టం చేశారు. గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి ఉన్న ప్రజాభిమానాన్ని దృష్టిలో పెట్టుకొని ఈసారి విజయం ఖాయమని పార్టీ నాయకులు, కార్యకర్తలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల మద్దతుతో మద్దికల్‌ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తన సంకల్పమని పోతెం సమ్మయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు





# సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

**క్యాన్సర్ పై హెల్త్ టాక్ నిర్వహించిన డిడిఎచ్ రెనోవా క్యాన్సర్ సెంటర్**

**మంచిర్యాల ,15,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) :** సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం జిఎచ్ఎంసి పోచారం సర్కిల్ కొర్రెముల సుప్రభాత్ టౌన్ షిప్ కమ్యూనిటీ హాల్ లో డిడిఎచ్ రెనోవా క్యాన్సర్ సెంటర్ యాజమాన్యం రిటైర్డ్ ఉద్యోగ కుటుంబాలకు, ఇతర ప్రజలకు క్యాన్సర్ వ్యాధి పై అవగాహన కొరకు హెల్త్ టాక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ మాట్లాడుతూ, ప్రపంచం లో గుండె పోటు తరువాత ఎక్కువ మంది ప్రజలు క్యాన్సర్ వ్యాధి తో మరణిస్తున్నారని,ఆస్ట్రేలియా దేశం లో ఈ వ్యాధి ఎక్కువగా ఉందని,క్యాన్సర్ వ్యాధి బారిన పడకుండా జీవన శైలి, ఆహార అలవాట్లు మార్చుకొని, పొగాకు,ఆల్కహాల్ సేవించడం మానుకోవాలని, ముందుగా గుర్తిస్తే నిర్మూలించవచ్చని అన్నారు .ప్రముఖ క్యాన్సర్ వ్యాధి నిపుణులు డా. బి.మధుసూదన్ రావు మాట్లాడుతూ, ప్రజలు క్యాన్సర్ వ్యాధిలో ఎన్ని రకాలు, లక్షణాలు, ముందస్తుగా ఏ విధంగా పరీక్షించవచ్చో,నివారణ చర్యలు గురించి వివరించారు. డిడిఎచ్ రెనోవా క్యాన్సర్ సెంటర్ యూనిట్ హెడ్ టి. శ్రీవల్లి మాట్లాడుతూ, విద్యానగర్,హైదరాబాద్ లో ఉన్న వారికి హాస్పిటల్ లో ఉచిత పరీక్షలతో పాటు తక్కువ ధరలో వైద్యం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు కొట్టే మల్లయ్య, సత్యనారాయణ,ఎం.రాజా నర్సు,చుక్కల నర్సయ్య జి.వి రాజీ రెడ్డి, జి.కనకయ్య, , వెంకట స్వామి, రామ రాజు, ఏ.ప్రభాకర్, రఫిక్, ప్రతాప్ సింగ్ ,వెంకటాద్రి టౌన్ షిప్ ఫేస్ వన్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు వినోద్ ,శరబయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి జన్మదిన వేడుకలు

**మంచిర్యాల, 15,డిసెంబర్ (ప్రజాజ్యోతి ):** బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి జన్మదినం సందర్భంగా సోమవారం బీజేపీ శ్రేణులు మంచిర్యాల పట్టణంలోని హొటల్ సుచిత్ర ఇన్ లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారంతో రక్త దాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో 46 మంది బీజేపీ కార్యకర్తలు రక్త దానం చేయడం జరిగింది. అనంతరం బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ , నాయకులు, కార్యకర్తలు రఘునాథ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. రఘునాథ్ వారి సతీమణి స్రవంతితో కలిసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తం జాజు, పెద్దపల్లి పురుషోత్తం, గాజుల ముఖేష్ గౌడ్, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, కొయ్యల ఎమాజీ, ఎనగందుల కృష్ణ మూర్తి, జోగుల శ్రీదేవి, రమేష్ జైన్, బియ్యాల సతీష్ రావు, అశ్విన్, రమణ రావు, గుండా ప్రభాకర్, అమిరిశెట్టి రాజ్ కుమార్, కుర్రె చక్రవర్తి, సత్రం రమేష్, బందెల రవి గౌడ్, నాగిరెడ్డి హేమంత్ రెడ్డి, స్వామి రెడ్డి, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు





# రాజంపేట సర్పంచ్‌గా మడవి శ్రీనివాస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

**బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ఆవిడపు ప్రణయ్ కుమార్**

ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 15 ప్రజా జ్యోతి: రాజంపేట గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి మడవి శ్రీనివాస్‌ను ఫుట్‌బాల్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ఆవిడపు ప్రణయ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ పరిధిలో అభ్యర్థితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రణయ్ కుమార్ మాట్లాడుతూ, గత మూడు దశాబ్దాలుగా ప్రజాసేవకు అంకితమైన వ్యక్తి మడవి శ్రీనివాస్ అని, స్థానిక సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న ప్రజల మనిషిని గెలిపిస్తే రాజంపేట అభివృద్ధికి బలమైన నాయకత్వం లభిస్తుందని తెలిపారు. సర్పంచ్ అభ్యర్థి మడవి శ్రీనివాస్ మాట్లాడుతూ, రాజంపేట ప్రజలు తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. గెలిచిన వెంటనే స్మశాన వాటిక పనులు పూర్తి చేయడంతో పాటు, డ్రైనేజీలు, అసంపూర్ణ రోడ్ల పూర్తి, వీధిదీపాల ఏర్పాటు సహా అన్ని అభివృద్ధి కార్యక్రమాలను ప్రాధాన్యతగా చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, బీసీ యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

# సిర్పూర్ (టి)మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా ఒడ్డెట్టి నాగమణి, నానయ్య, ఉప సర్పంచ్ గా దుర్గం ప్రశాంత్

డిసెంబర్ 15, సిర్పూర్(టి) నియోజకవర్గ ప్రజా జ్యోతి ప్రతినిధి: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండల కేంద్రంలో నిర్వహించిన రెండో విడత స్థానిక సంస్థల ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ రాత్రి 12గంటల వరకు కొనసా గింది.అట్టి నేపథ్యంలో సిర్పూర్ (టి)ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు బలపరిచిన అభ్యర్థి ఒడ్డేటి నాగమణి నానయ్య విజయ దంకా మోగించారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ దండే విటల్ బలపరిచిన సమీప అభ్యర్థి సబియా సుల్తానా పై ఒడ్డేటి నాగమణి గెలుపొందారు సిర్పూర్(టి)మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానాన్ని కైవసం చేసుకున్నారు.అదేవిధంగా 14 వార్డ్ మెంబర్ల ఎన్నిక ప్రక్రియలో దుర్గం ప్రశాంత్ ను ఉప సర్పంచ్ గా వార్డ్ మెంబర్లు ఎన్నుకున్నారు. అనంతరం,మేజర్ గ్రామ పంచా యతీ సర్పంచ్ గా గెలుపొందిన ఒడ్డేట్టి నాగమణి,నానయ్య మాట్లాడుతూ..ఓట్లు వేసి గెలిపించిన మండల ప్రజలకు కృత జ్ఞతలు తెలిపారు. నన్ను నమ్మి నాపై విశ్వాసంతో గెలిపించిన నా సిర్పూర్(టి)ప్రజలకు అండగా, తోడుగా,ధైర్యంగా ఉండి అను నిత్యం అందుబాటు లో ఉండి సేవలు అందిస్తానని ఎలాంటి సమస్యలైనా పరిష్కరిస్తానని అన్నారు. సిర్పూర్(టి) మండలం తో పాటు14 వార్డులను అభివృద్ధి చేస్తానని అన్నారు. సిర్పూర్ (టి) రూపు రేఖలు మార్చి అభివృద్ధి చేయడానికి ప్రజల సలహాలు సూచనలు తీసుకొని నిరంతరం అభివృద్ధి చేయడానికి శక్తి వంచ నగా పనిచేసి మండల అభివృద్దే ముఖ్యలక్ష్యంగా సేవలు చేసి ఓటు వేసి గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటానని అన్నారు.



# ప్రజల సౌకర్యార్థం తపాలా శాఖ ఉప కార్యాలయం ఏర్పాటు

మంచిర్యాల, 15, డిసెంబర్ (ప్రజాజ్యోతి): మంచిర్యాల జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ప్రజల సౌకర్యార్థం తపాలా శాఖ ఉప కార్యాలయం ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, తపాలా శాఖ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్స్ ఆర్. రామారావు, సబ్ పోస్ట్ మాస్టర్ వి. రవి, టి. ప్రణబ్ లతో కలిసి తపాలా శాఖ ఉప కార్యాలయాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల సౌకర్యార్థం సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయం లో సబ్ పోస్ట్ ఆఫీస్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కార్యాలయం ద్వారా పొదుపు ఖాతాలు, స్పీడ్ పోస్ట్, రిజిస్టర్ పోస్ట్, పార్సిల్ సేవ, జీవిత భీమా, ఆర్.డి., సుకన్య సమృద్ధి, టైం డిపాజిట్, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, మంత్లీ ఇన్కమ్ స్కీం, సీనియర్ సిటిజన్, నిసాన్ వికాస్ పాత్ర, ఇతర అన్ని తపాలా సేవలు అందుబాటు లో ఉంటాయని తెలిపారు. ఈ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పెద్దపల్లి–మంచిర్యాల అభివృద్ధికి వేల కోట్ల ప్రాజెక్టులు – సెమీకండక్టర్ ఫెసిలిటీపై కేంద్రానికి వినతి

**పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ**

మంచిర్యాల, 15, డిసెంబర్,( ప్రజా జ్యోతి): పెద్దపల్లి–మంచిర్యాల జిల్లాలకు సంబంధించిన 4 వేల కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టుల పురోగతిపై ఎంపీ గడ్డం వంశీ కృష్ణ పార్లమెంట్‌లో కేంద్ర రైల్వే, ఐటీ మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్ ను సోమవారం ప్రశ్నించారు. ప్రాజెక్టుల స్థితిగతులపై పూర్తి వివరాలతో సమాధానం ఇస్తామని మంత్రి హామీ ఇచ్చారు.అదే సమయంలో, తెలంగాణకు తీసుకురావాల్సిన సెమీ కండక్టర్ ఫెసిలిటీ రాజకీయ కారణాలతో ఆంధ్రప్రదేశ్‌కు తరలించడంపై ఎంపీ తీవ్ర అభ్యంతరం తెలిపారు. ఈ ప్రాజెక్టు తెలంగాణకు వచ్చి ఉంటే వేలాది యువతకు ఉద్యోగ అవకాశాలు కలిగేవన్నారు. స్పష్టమైన ప్రపోజల్ ఇవ్వాలని కేంద్రం సూచించగా, దానిపై అన్ని అవకాశాలు పరిశీలిస్తామని మంత్రి తెలిపారు. ఈ నేపథ్యంలో మంత్రి అశ్విని వైష్ణవ్ ని ఎంపీ వ్యక్తిగతంగా కలిసి, పెద్దపల్లి%-%మంచిర్యాల ప్రాంతంలో ఉన్న నీటి వనరులు, భూమి లభ్యత, నైపుణ్యం కలిగిన యువత ప్రతిభను వివరించారు. రామగుండం ఫర్టిలైజర్ కార్పొరేషన్, సింగరేణి సంస్థల విజయాన్ని ఉదాహరణగా చూపుతూ, ఈ ప్రాంతం పరిశ్రమలకు అత్యంత అనుకూలమని తెలిపారు. సెమీకండక్టర్ ఫెసిలిటీ ఏర్పాటు అయితే రాష్ట్ర అభివృద్ధికి, యువత భవిష్యత్తుకు గణనీయమైన ప్రయోజనం ఉంటుందని ఎంపీ ఆశాభావం వ్యక్తం చేశారు.



# ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలి:డీసీసీ ప్రెసిడెంట్ సుగుణ అజ్మీరా శ్యామ్ నాయక్

ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 15 (ప్రజా జ్యోతి): పంచాయతీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ నూతన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులకు ఆసిఫాబాద్ పట్టణంలో ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క, నియోజకవర్గం ఇంచార్జ్ అజ్మీరా శ్యామ్ నాయక్ ముఖ్య అతిథులుగా హాజరై, విజేతలను శాలువాలతో సత్కరించారు. వాంకిడి మండలం సమేల గ్రామ సర్పంచ్ వాడ్గురె సంతోష్, లింగపూర్ మండలం పిట్టిగూడ గ్రామ సర్పంచ్ బానోత్ సునీత, నార్నూర్ మండలం ఉమ్రి గ్రామ సర్పంచ్ జాదవ్ సంతోష్‌తో పాటు పలువురు ఉపసర్పంచులు, వార్డు సభ్యులు ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క మాట్లాడుతూ.. ప్రజల ఆశీర్వాదంతో గెలిచిన ప్రజాప్రతినిధులు గ్రామ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. గ్రామ పాలన బలోపేతానికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కట్టుబడి ఉందని, ప్రజల సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని పారదర్శక పాలన అందించాలన్నారు. నూతనంగా ఎన్నికైన ప్రతినిధులకు పార్టీ పూర్తి సహకారం అందిస్తుందని భరోసా ఇచ్చారు. నియోజకవర్గం ఇంచార్జ్ అజ్మీరా శ్యామ్ నాయక్ మాట్లాడుతూ, గ్రామాల సమగ్ర అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా సర్పంచులు అంకితభావంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆదిల్‌పేట్ అభివృద్ధికి కాంగ్రెస్ బలమైన హామీ

- ఆకుల అంజన్నకు భారీ మెజారిటీతో గెలిపించాలి
- మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి పిలుపు



**మందమర్రి టౌన్ డిసెంబర్ 15 ప్రజా జ్యోతి:** ఆదిల్‌పేట్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఆకుల అంజన్నను భారీ మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ప్రజలను కోరారు. ఆదిల్‌పేట్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో మంత్రి పాల్గొని మాట్లాడారు. ఆకుల అంజన్న గెలుపుతో గ్రామ అభివృద్ధికి కొత్త దిశ లభిస్తుందని, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మరిన్ని నిధులు తీసుకొచ్చి ఆదిల్‌పేట్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, రహదారులు, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్ సమస్యల పరిష్కారంతో పాటు పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. గ్రామస్థుల అవసరాలను గుర్తించి ప్రజాప్రతినిధిగా ఆకుల అంజన్న నిరంతరం ప్రజల మధ్య ఉండి సమస్యలను పరిష్కరించే సామర్థ్యం కలవాడని ప్రశంసించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున గ్రామ పంచాయతీలకు నిధుల కొరత ఉండదని, ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా అమలు చేస్తామని తెలిపారు. ఆదిల్‌పేట్‌ను మోడల్ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని, ఇందుకోసం ప్రజల ఆశీర్వాదం అవసరమని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఆకుల అంజన్నకు మద్దతు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ఆదిల్ పేట్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మంద తిరుమలరెడ్డి , కాంగ్రెస్ పార్టీ నాయకులు సంఫీ సంతోష్, ఆకుల చందు గోదారి రాజేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళలు తదితరులు నాయకులు

# తాండూర్ మండలంలో హస్తం హవా పల్లెపూరులో తగ్గని హస్తం జోరు

**మండలంలో 15 గ్రామపంచాయతీలకు 14 హస్తం కైవసం 1 టిఆర్ఎస్...**



**తాండూరు డిసెంబర్ 15 ప్రజాజ్యోతి:** రెండో విడత గ్రామపం చాయతీ ఎన్నికలు ఆదివారం ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం 7 గంటల నుంచి మధ్యా హ్నం 1 గంట వరకు బ్యాలెట్ పద్ధతిలో పోలింగ్ ప్రక్రియ కొనసాగింది. తాండూర్ మండలంలో 15 గ్రా మపంచాయతీల్లో 27,757మంది ఓటర్లకు గాను 21,794మంది ఓటు హక్కు వినియో గించుకు న్నారు. 78.52శాతం పోలింగ్ నమోదైంది. ద్వార కాపూర్ గ్రామపంచాయతీలో అత్యధికంగా 92శాతం, మాదారం గ్రామపంచాయతీలో అత్యల ్పగా 64శాతం ఓటింగ్ నమోదైంది. భీమిని మండ లంలో 12గ్రామ పంచాయతీలకు, 94 వార్డులకు ఎన్నికలు జరిగాయి. మొత్తం 11,529ఓటర్లకు గా ను 10,364 మంది ఓటర్లు తమ ఓటును వినియో గించుకున్నారు. 89.90 శాతం పోలింగ్ జరిగింది. కన్నెపల్లి మండలంలో 14గ్రామ పంచాయతీలు, 115వార్డు మెంబర్ స్థానాలకు ఎన్నికలు నిర్వహించ గా 14,781ఓటర్లకు గాను 13,357 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 90.37శాతం ఓటింగ్ నమోదైంది. వేమనపల్లి మం డలంలో 13సర్పంచ్ స్థానాలకు 118వార్డు స్థానాల కు ఎన్నికలు నిర్వహించగా 15,081 మంది ఓట ర్లకు గాను 13.422 ఓటర్లు తమ ఓటు హక్కును వినియో గించుకున్నారు అలాగే తాండూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా ముడిమడుగుల సురేష్ భారీ మెజారిటీతో గెలుపొందారు ఉప సర్పంచ్ గా సత్యనారాయణ ను ఎన్నుకున్నారు సురేష్ కు పదిమంది వార్డుసభ్యు లు కాగా నలుగురు ఇతరులు మొత్తం 14 వార్డులలో 10 వార్డులకు కాంగ్రెస్ విజయం సాధించింది.మండలంలో 15 గ్రామ పంచాయతీలకు 14 కాంగ్రెస్ కైవసం చేసుకోగా ఒకటి రేచిని గ్రామపంచాయతీ టిఆర్ఎస్ కేవలం చేసుకుంది ఇలా పల్లెలలో ప్రశాంతంగా పోలింగ్ ముగిసింది

# కమీషనరేట్ లో మూడవ విడుత ఎన్నికలు జరిగే మండలాలలో 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలు

**మంచిర్యాల, 15, డిసెంబర్ ( ప్రజా జ్యోతి):** రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధి లో ఈనెల 17 న జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికలు ఫేజ్-అనగా మూడవ విడత సందర్భంగా ఎన్నికల సమయంలో శాంతి భద్రతల పరిరక్షణ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ కోసం సెక్షన్ 163 బి. ఎన్ ఎస్ ఎస్ ఉత్తర్వులను రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా సోమవారం జారీ చేశారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి జోన్ మూడవ విడత సుల్తానాబాద్, ఎలిగేడు, పెద్దపల్లి, ఓదెల మండలాలలో మంచిర్యాల జోన్ పరిధిలో భీమారం, చెన్నూర్, జైపూర్, కోటపల్లి, మందమర్రి మండలాలలో ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడానికి పైన తెలియజేసిన ప్రాంతాలలో సెక్షన్ 163 బి. ఎన్. ఎస్. ఎస్ సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో 5 మంది లేదా అంతకంటే ఎక్కువ మంది ప్రజలు గుమిగూడకూడదని, సంబంధిత అధికారుల నుంచి ముందస్తు అనుమతి పొందిన తర్వాత మాత్రమే చట్టబద్ధమైన సమావేశాన్ని నిర్వహించాలన్నారు. ఈ ఉత్తర్వులు ఈ నెల 15 సాయంత్రం 5 గంటల నుంచి 17 వరకు ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ పూర్తయి ఫలితాలు వెల్లడి వరకు అమలులో ఉంటుందని, ఈ ఆదేశాలను ఉల్లంఘించే ఏ వ్యక్తి అయినా చట్టం ప్రకారం చర్యలు తీసుకోబడునని రామగుండం పోలీస్ కమీషనర్ తెలిపారు.



# రిజర్వేషన్ పితా మహుడుకి ఘన నివాళ్లు

**వాంకిడి,డిసెంబర్ 15( ప్రజా జ్యోతి ):** రిజర్వేషన్ పితా మహుడు కొల్హాపూర్ సంస్థానానికి మొదటి మహారాజు సాహు మహారాజ్ 276వ వర్ధంతి సందర్భంగా సోమవారం ఆయనకు జేత్వాన్ విహార్లో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పంచశీల ఆలపించినారు.అనంతరం భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్,మండల భారతీయ బౌద్ధ మహాసభ గౌరవ అధ్యక్షులు జయరాం ఉప్రేలు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను చదివించడానికి ఆర్థిక సహాయం చేశారని, ఆ ఆలోచనతోనే భారత దేశంలో అణగారిన ప్రజల ఉన్నతికి రిజర్వేషన్ వ్యవస్థ అవసరమని గ్రహించి తన రాజ్యంలో అమలు పరిచిన గొప్ప మహారాజు సాహు మహారాజ్ అని పేర్కొన్నారు. అంబేద్కర్ భారత రాజ్యాంగ రచనలో ఈ విధానాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం సమాజ అధ్యక్షులు శ్యామరావు లహుజీ దర్రే,నాయకులు, ప్రతాప్, రమేష్, వివేక్, సురేష్,నూతన్, ప్రకాష్, శ్రీధర్ పాల్గొన్నారు.

# ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**జైపూర్: డిసెంబర్ 15 (ప్రజా జ్యోతి):** జైపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సోమవారం కలెక్టర్ కుమార్ దీపక్ ఎన్నికల్లో భాగంగా నిర్వహిస్తున్న ఎన్నికల ఏర్పాట్లను ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ బ్యాలెట్ పేపర్లను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి ఎలాంటి లోటు పాట్లు లేకుండా చూడాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా పారదర్శకంగా సాగేందుకు ప్రతి అంశాన్ని ముందుగానే సిద్ధం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సత్యనారాయణ, ఎంపీవో శ్రీపతి బాపు రావు, ఏ ఈ (పి ఆర్)రాజకుమార్ తో పాటు పంచాయతీ కార్యదర్శి ఉదయ్ కుమార్,ఇతర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# బిల్ కలెక్టర్ల సమస్యలను పరిష్కరించాలి

- జిల్లా విద్యుత్ ఎస్.ఈ కి వినతి పత్రం

**మంచిర్యాల, 15, డిసెంబర్( ప్రజా జ్యోతి):** సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం జిల్లా నూతనంగా బాధ్యతలు చేపట్టిన విద్యుత్ జిల్లా అధికారి ఎస్. ఈ రాజన్న కు శుభాకాంక్షలు తెలిపి అనంతరం జిల్లాలో బిల్ కలెక్టర్లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని సమాన పనికి సమాన వేతనం, ఐడి కార్డులు, హెల్త్ కార్డులు ఇవ్వాలని వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిందం వెంకన్న యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ( సీఐటీయు) జిల్లా అధ్యక్షులు, మహేందర్ సిఐటియు మండల నాయకులు, బిల్లు కలెక్టర్ లు అంజి, శ్రీనివాసు కిష్టయ్య జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.



# డిసెంబర్ 31,జనవరి 4వ తేదీ వరకు జరిగే సీఐటీయు

- 18వ అఖిల భారత మహాసభలు జయప్రదం చేయండి
- సీఐటీయు కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ
- పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం
- లేబర్ కోడ్స్ ను రద్దు కై - కార్మికులు హక్కుల రక్షణ కై సీఐటీయూ పోరాటం
- దుంపల రంజిత్ కుమార్ సీఐటీయు జిల్లా కార్యదర్శి



**మంచిర్యాల, 15, డిసెంబర్ ( ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయం వద్ద సోమవారం సీఐటియు 18వ అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలంటూ దాసరి రాజేశ్వరి సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా దుంపల రంజిత్ కుమార్ సీఐటీయూ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ, కార్మికుల సమస్యల పరిష్కరమే ధ్యేయంగా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తున్న సంఘం సీఐటీయూ. కేంద్రంలో నరేంద్రమోడీ బీజేపీ ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను, హక్కులను రద్దు చేస్తూ, కార్పొరేట్ కంపెనీలకు, పెట్టుబడిదారులకు లాభాలు చేకూర్చే విదంగా లేబర్ కోడ్స్ తెచ్చింది. ఈ చట్టాలు అమలు జరిపి కార్మికులను బానిసలుగా మార్చడానికి కేంద్ర బీజేపీ ప్రభుత్వం పూనుకుం టుంద న్నారు. దేశంలో ప్రభుత్వానికి అధిక ఆదాయం తీసుకొచ్చే అసంఘటిత కార్మికులు, స్కిం వర్కర్ల మరియు పరిశ్రమలల్లో పని చేస్తున్న ఉద్యోగ, కార్మికుల పరిస్థితి దుర్భరంగా మారె ప్రమాదం ఉందని, ప్రభుత్వం వెట్టి చాకిరీ చేయించుకుంటూ కార్మికులను శ్రమ దోపిడీకి గురిచేస్తుందన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం విధానాలకు వ్యతిరేకంగా, కార్మికులు హక్కుల రక్షణ కై ఆందోళన పోరాటాలను, భవిష్యత్తు కార్యచరణను ఈ మహాసభలలో చర్చించుకోవడం జరుగుతుందని తెలిపారు. కావున డిసెంబర్ 31న జరిగే వ తేదీన విశాఖపట్నంలో జరిగే ర్యాలీ ప్రదర్శన, బహిరంగ సభలో అధిక సంఖ్యలో కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ.మౌలాలి, జి. ప్రకాష్ జిల్లా కమిటీ సభ్యులు, నాయకులు చిప్పకుర్తి కుమార్, మహేందర్, సుధాకర్, దర్శనాల గిరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గుండి గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో మాజీ డీసీసీ అధ్యక్షులు విశ్వప్రసాద్ రావు



**సిఫాబాద్ టౌన్, డిసెంబర్ 15 ప్రజా జ్యోతి:** గుండి గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారం సోమవారం ఘనంగా జరిగింది. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సెండే దత్తు గారి కోసం మాజీ డీసీసీ అధ్యక్షులు కొక్కిరాల విశ్వప్రసాద్, మాజీ ఎంపీపీ బాలేష్ గౌడ్, గుండి మాజీ ఎంపీటీసీ సభ్యులు మరియు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గాదవెణీ మల్లేష్ అగ్రనేతలుగా పాల్గొన్నారు. ప్రచారంలో గ్రామంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, యువకులు, పెద్దలు పెద్ద సంఖ్యలో హాజరై సర్పంచ్ అభ్యర్థి సెండే దత్తుకు మద్దతు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు సర్పంచ్ అభ్యర్థిని కత్తెర గుర్తుపై ఓటు వేయాలని గ్రామస్తులను పిలిచారు. వారు గెలిస్తే గ్రామ సమస్యలు పరిష్కరించబడతాయి, అభివృద్ధి పనులు వేగంగా జరుగుతాయి, విద్యా, వృత్తి అవకాశాలు మెరుగవుతాయని తెలిపారు. సర్పంచ్ అభ్యర్థి సెండే దత్తు మాట్లాడుతూ, "గ్రామ ప్రజలు నాకు అవకాశం ఇస్తే గుండి బ్రిడ్జి నిర్మాణం, డ్రైనేజీలు, రోడ్ల మరమ్మత్తులు, వీధిదీపాల ఏర్పాటు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలను ప్రాధాన్యతగా చేపడతాను. గ్రామాభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తాను" అని హామీ ఇచ్చారు. ప్రచారంలో పార్టీ నేతలు, కార్యకర్తలు గ్రామంలోని ఇంటింటికి చేరి ప్రజలకు అభ్యర్థి గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులను పెద్ద మెజార్టీతో సెండే దత్తును గెలిపించాలని కోరారు. కాగా, గుండి గ్రామంలో ఈ ఎన్నికలకు భారీ స్పందన ఉండటం గమనార్హం. ప్రతి ఓటరు కుటుంబాన్ని చేరుకొని ప్రజల సమస్యలను పరిగణనలోకి తీసుకోవడం కోసం ప్రచారం బాగానే కొనసాగుతుందని పార్టీ నేతలు తెలిపారు.

# మూడవ విడత పంచాయతీ ఎన్నికలకు జిల్లా కలెక్టర్ పూర్తి స్థాయి ఏర్పాట్లు

**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 15 ప్రజా జ్యోతి:** జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో 3వ విడత సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు జరగనున్న ఎన్నికలపై పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. సోమవారం ఆసిఫాబాద్ కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జూమ్ ద్వారా నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆసిఫాబాద్, రెబ్బెన, తిర్యాణి, కాగజ్ నగర్ మండలాల స్టేజ్ 2 రిజిస్టర్డ్ ఆఫీసర్లు (ఆర్ఓ) పాల్గొన్నారు. సమావేశంలో ఎన్నికల నిర్వహణ, సిబ్బంది కేటాయింపు, భద్రతా ఏర్పాట్లు, పోలింగ్ కేంద్రాల సన్నాహాలు తదితర అంశాలపై వివరణాత్మకంగా చర్చ జరిపారు. జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే ఎన్నికలు నిశ్చలంగా, పారదర్శకంగా, సజావుగా జరగేలా అన్ని అధికారులను కట్టుబాటుతో మార్గనిర్దేశం చేశారు. అంతేకాక, ప్రతీ పోలింగ్ కేంద్రంలో సాంకేతిక సౌకర్యాలు, ఇ-వోటింగ్, పోలీసు భద్రత, జనసౌకర్యాల ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే ఎన్నికలకు సంబంధించి ప్రతి ఒక్క అధికారిని కచ్చితమైన విధంగా సమన్వయం చేసుకోవడానికి హితవుచేశారు.





# రాజంపేట సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో అజ్మీరా శ్యామ్ నాయక్

**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 15 ప్రజా జ్యోతి:** రాజంపేట గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల ప్రచారం సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ పాల్గొని అభ్యర్థి నాంపల్లి శంకర్ కోసం మద్దతు ప్రకటించారు. శ్యామ్ నాయక్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నాంపల్లి శంకర్ గారి కత్తెర గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించగలరని అన్నారు. గ్రామాభివృద్ధి, ప్రజాసేవలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టను గట్టి చేయడమే పార్టీ ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అభ్యర్థికి మద్దతు ప్రకటించారు. పార్టీ నేతలు ప్రజలను నాంపల్లి శంకర్ గెలుపుకు మద్దతు ఇవ్వాలని, గ్రామ అభివృద్ధికి ముందడుగు వేయాలని విజ్ఞప్తి చేశారు.

# ఈ నెల 28న శ్రీరాంపూర్ లో ఉద్యోగ క్రీడకారులు, కళాకారుల ఆత్మీయ సమ్మేళణం

**వాల్ పోస్టర్ బ్రోచర్ ను విడుదల చేసిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, 15, డిసెంబర్ ( ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలోని శ్రీరాంపూర్ ప్రగతి స్టేడియం లో గల సిఈఆర్ క్లబ్బులో ఈ నెల 28 న ఉద్యోగ క్రీడాకారులు, కళాకారులు, అధికారుల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించనున్నారు. సోమవారం సాయంత్రం ఆత్మీయ సమ్మేళనం కోసం జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ జి హనుమంత రెడ్డి, కో ఆర్డినేటర్ గూడూరి యాదిరెడ్డి, టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి కే సురేందర్రెడ్డి, కో కోఆర్డినేటర్ ఇసంపెల్లి రాంచదర్, కోశాధికారి ఎద్దు సదయ్యల తో కలిసి జిల్లా కలెక్టర్ కుమార్, ఆత్మీయ సమ్మేళణం వాల్ పోస్టర్ బ్రోచర్ %అబ% విడుదల చేశారు. ఈ సమ్మేళణానికి హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ను కమిటీ సభ్యులు ఆహ్వానించారు. ఈనెల 28న ఉద్యోగులు, కళాకారులు, అధికారులు ఆత్మీయ సమ్మేళణం జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఈ సమ్మేళణానికి శ్రీరాంపూర్ జీఎం ఎం శ్రీనివాస్ అధ్యక్షత వహిస్తారని, సింగరేణి సీఎండీ బలరామ్ ముఖ్య అతిధిగా హాజరవుతారని తెలిపారు. క్రీడాకారులు, రిటైర్డ్ మెంట్ క్రీడాకారులు, స్పోర్ట్స్ సూపర్వైజర్, కోఆర్డినేటర్లు ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా కమిటీ కన్వీనర్ జీ ఆదిరెడ్డి, కమిటి సభ్యులు మాట్లాడుతు, ఈ నెల 28న జరిగే ఆత్మీయ సమ్మేళనంలో శ్రీరాంపూర్ ఏరియా క్రీడాకారులు, రిటైర్డ్ జీఎంలు, అధికారులు, కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ హనుమంతరెడ్డి, బానుప్రకాష్, గుర్రాల కృష్ణారెడ్డి, రాళ్లబండి రాజన్న, దమ్మాల శ్రీనివాస్, గద్దల బానయ్య, ఉపేందర్, కృష్ణారెడ్డి, బాబురావు, రాజభద్రి, రాజారెడ్డి, బీ కృష్ణ పాల్గోన్నారు.



# మంచిర్యాల జిల్లాలో తవ్వకాల్లో లభించిన అమ్మవారి విగ్రహం



**మంచిర్యాల, 15, డిసెంబర్ ( ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా మంచిర్యాల పట్టణం సమీపంలోని ముల్కల ఘాట్ రోడ్డు లోని వ్యవసాయ భూమిలో దుర్గామాత అమ్మవారి ప్రతిమ బయటపడింది. ఇటీవల ఆ ప్రాంతానికి వచ్చిన సాధువులు ఇక్కడ వ్యవసాయ భూమిలో అమ్మవారి ప్రతిమలో ఉన్నాయని తెలిపారు. దీంతో హిందూ సంఘాలు, భక్తులు కలిసి భూమి యజమానితో మాట్లాడి పూజారుల సమక్షంలో సోమవారం తవ్వకాలు జరపగా అమ్మవారి విగ్రహం బయటపడింది. దాంతో ఆ విగ్రహానికి కుంకుమ పసుపు జల్లుతు పూజా కార్యక్రమాలను పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి జరిపించారు.

## ఎన్నికలకు పటిష్ట బందోబస్తు: 795 పోలీస్ సిబ్బందిని నియమించిన ఎస్పీ



**ఆసిఫాబాద్ టౌన్, డిసెంబర్ 15: ప్రజా జ్యోతి:** మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు సజావుగా, నిష్పక్షపాతంగా జరగటానికి ఆసిఫాబాద్ జిల్లా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ నితికా పంత్ తెలిపారు, ఈ నెల 17న జరిగే ఎన్నికల కోసం 795 మంది పోలీస్, ఇతర శాఖల సిబ్బందిని నియమించామని వెల్లడించారు. సోమవారం సాయంత్రం 5 గంటల నుంచి ఎన్నికలు పూర్తయ్యే వరకు 163 బీఎన్ఎస్ఎస్ బలగాలు (%దీబీూూ%) అమల్లో ఉంటాయి అని ఎస్పీ చెప్పారు. పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో గుంపులు, ర్యాలీలు, వేడుకలు కట్టివేయడం పూర్తిగా నిషేధం అని స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ చెప్పారు: "ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటర్ల భద్రతకు అన్ని ఏర్పాట్లు తీసుకున్నాం. ప్రజలు ప్రశాంతంగా, భయము లేకుండా ఓటు హక్కు వినియోగించగలుగుతారు" అని పేర్కొన్నారు. ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం, ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లలో ప్రతి ఊరులో ప్రత్యేక పోలీస్ బలగాలు, ప్రధాన రహదారులు, ప్రధాన ప్రాంతాలపై పటిష్ట మానిటరింగ్, ట్రాఫిక్ నియంత్రణ వంటి ఏర్పాట్లు చేపట్టబడ్డాయి.ం

## భర్తను హత్య చేసిన భార్య..

**మందమర్రి, డిసెంబర్ 15(ప్రజాజ్యోతి):** మందమర్రి పట్టణంలోని రాజీవ్ నగర్ నివాసి మృతుడు మాటెటి చంద్రయ్య 50 హత్యకు గురైయ్యారు. పట్టణ ఎస్సై రాజశేఖర్ తెలిపిన వివరాల మేరకు లారీ డ్రైవర్ గా విధులు నిర్వర్తిస్తున్న చంద్రయ్య మద్యం సేవించి కుటుంబ సభ్యుల పై దాడి చేసినట్లు తెలిపారు. వేధింపులు భరించలేక, మృతుడి భార్య మాటేటి లక్ష్మి స్టీల్ రాడ్ తో చంద్రయ్య తల పై పలుమార్లు దాడి చేసినట్లు చంద్రయ్య అక్కడికి అక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి సోదరి దుడం లక్ష్మి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మందమర్రి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శశిధర్ రెడ్డి, సబ్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



# భూపాలపట్నం గ్రామ సర్పంచ్ గా కోర్వేత రాజారాం, గ్రామ ప్రజలచే ఏకగ్రీవం

**వార్డ్ మెంబర్లను ఎన్నికతో ఉప సర్పంచ్ గా కోట శ్రీనివాస్**



**డిసెంబర్ 15, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రజా జ్యోతి ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండలం కేంద్రంలో రెండో విడత స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంలో నామినేషన్ స్వీకరణ నేపథ్యంలో భూపాల పట్నం గ్రామ నుండి సర్పంచ్ పదవికి ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాకపోవడం విశేషం అట్టి తరుణంలో భూపాలపట్నం గ్రామ ప్రజలుఏకమైవారి గ్రామ అభివృద్ధి కొరకు అందరూ కలిసికట్టుగా నిర్ణయించుకొని గ్రామ ప్రజల అభిప్రాయం మేరకు భూపాల పట్నం గ్రామ నివాసి చదువు కున్న మంచి వ్యక్తిని నీతి నిజా యితీపరుడైన కొర్వేత రాజారామ్ ను గ్రామ ప్రజలు భూపాలపట్నం గ్రామ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. భూపాలపట్నం గ్రామ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన కొర్వేతా రాజారాం తనను పెద్ద మనసుతో ఏకగ్రీవ గ్రామ సర్పంచ్‌గా ఎన్నుకొని సేవలు చేసే భాగ్యం కల్పించిన గ్రామ ప్రజలకు మనస్పూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు.అదే విధంగా,ఆ గ్రామంలోని 8 వార్డు లకు సభ్యులుగా పోటీచేసి గెలి చిన వార్డ్ వార్డు సభ్యులు వారికి ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు వార్డు సభ్యుల ఎన్నికతో ఉప సర్పంచ్ పదవి కైవాసం చేసుకున్న కోట శ్రీనివాస్ వార్డ్ మెంబర్లకు కృత జ్ఞతలు తెలిపారు. అనంతరం ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన సర్పంచ్ కొర్వేతా రాజారాం,ఉప సర్పంచ్ కోట శ్రీనివాస్ మాట్లాడు తూ... తమపై విశ్వాసంతో గెలిపించి నమ్మకంతో కీలక గ్రామ ప్రథమ పౌరుడిగా బాధ్యతలు ఇచ్చి సేవ చేసే అవకాశం కల్పించి న గ్రామ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయమని అన్నారు.నిత్యం గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి పారదర్శకతతో నీతినిజాయితీతో జవాబుదారి తనంతో సేవలు అందిస్తామని అన్నారు, ప్రజల ప్రతి సమస్యలను అధికారులతో దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే టట్లు కృషి చేస్తామని అన్నారు. భూపాలపట్నం గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడంలో ప్రజల నిర్ణయంతో ముందుంటా మని అన్నారు. డ్రైనేజీలు, స్ట్రీట్ లైట్లు,సీసీ రోడ్లు, వేయించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో భూపాలపట్నం గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని అన్నారు. గ్రామ ప్రథమ పౌరుడిగా సేవలు చేసే అవకాశం కల్పించిన గ్రామ ప్రజలకు ఏకగ్రీవ సర్పంచ్ కొర్వేతా రాజారాం,ఉపసర్పంచ్ కోట శ్రీనివాస్ మనస్పూర్తిగా ధన్యవాదాలు తెలిపారు.

# గుర్తింపు సంఘం పై మండిపడ్డ కంపెల్లి సమ్మయ్య..

**మందమర్రి, డిసెంబర్ 15(ప్రజాజ్యోతి):** పట్టణ ప్రెస్ క్లబ్ వేదికగా సోమవారం నిర్వహించిన సమావేశంలో ఐ.ఎన్.టి.యు.సి నాయకులు కంపెల్లి సమ్మయ్య, దేవి భూమయ్య ఎ.ఐ.టి.యు.సి నాయకుల పై మండిపడ్డారు. ఈ సందర్భంగా కంపెల్లి సమ్మయ్య, దేవి భూమయ్య మాట్లాడుతూ గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు జరిగి ఈ నెల 27వ తేదీ నాటికి రెండేళ్ళ పూర్తి కావస్తుందని రెండేళ్లలో కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో వైఫల్యం చెందారని ఆరోపించారు. గుర్తింపు సంఘం పనితీరు పై కార్మికుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతుందని, ఇచ్చిన హామీలలో ఒక్కటీ అమలు కాకపోవడం దురదృష్ట కరమని అన్నారు. సొంతింటి పథకం అమలు, పెర్క్స్‌పై ఆదాయపు పన్ను రద్దు, న్యాయమైన బదిలీ విధానం వంటి కీలక సమస్యల పై గుర్తింపు సంఘం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. రెండు సంవత్సరాలుగా ఈ సమస్యల పై మేనేజ్‌మెంట్‌ను నిలదీయడంలో సంఘం నిర్లక్ష్యం వహించిందని చర్చలు, సమావేశాలతో కార్మికులకు జరిగిన మేలు ఏమిటో చెప్పాలని అన్నారు. వంద మస్టర్ల నిబంధనను 150 మస్టర్లకు పెంచుతూ కార్మికులను ఉద్యోగాల నుంచి తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నా



గుర్తింపు సంఘం మాట మాట్లాడకపోవడం బాధాకరమని అని అన్నారు. అధికారులకు వర్తించే బదిలీ విధానాన్ని కార్మికుల పై రుద్దడం ద్వారా కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని అన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొన్న సింగరేణి కార్మికులకు విధి నిర్వహణ, ప్రయాణ భత్యాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేయడం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. ఈ విషయంలో యాజమాన్యం వెంటనే తన వైఖరి మార్చుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వై. సత్యనారాయణ, పి. వెంకటస్వామి, కనకయ్య, కుక్కల ఓదెలు, ఈదునూరి బాబు, జగన్నాథ్ చారి, కర్నూరి తిరుపతి, బియ్యపు సదయ్య, దాసరి భాస్కర్, మంతెన గోపి, కనకయ్య, రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# చాందా (టి) సర్పంచ్‌గా కత్తూరి మంజూష:అఖిలేష్

**వారిని సన్మానించిన మాజీ మంత్రి జోగు రామన్న**

**అదిలాబాద్ టౌన్ డిసెంబర్ 15 ( ప్రజాజ్యోతి) :** అదిలాబాద్ మండలం చాందా (టి ) సర్పంచ్ గా బి. ఆర్.ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కత్తూరి మంజూష- అఖిలేష్ తన ప్రత్యర్థి బిజెపి అభ్యర్థి పై గెలుపొందారు. వారిని , బిఆర్ఎస్ పార్టీ నుండి గెలుపొందిన సర్పంచ్ లను మాజీ మంత్రి జోగు రామన్న సోమవారం బి ఆర్ ఎస్ పార్టీ క్యాంపు ఆఫీస్ లో సన్మానించారు. కత్తూరి అఖిలేష్ గత పది సంవత్సరాలు నుండి మాజీమంత్రి జోగు రామన్న సమక్షంలో బి.ఆర్.ఎస్ పార్టీ లో ఉన్నాడు. చాందా గ్రామంలో గత ఐదు సంవత్సరాలుగా శాంతి యూత్ అధ్యక్షునిగా కొనసాగాడు. పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు . కత్తూరి అఖిలేష్




మాట్లాడుతు తనకు ఓటు వేసిన గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. గ్రామ అభివృద్దె ధ్యేయంగా పనిచేస్తానన్నారు.

# చిలపల్లి గ్రామ 8వ వార్డ్ అభివృద్ధే ముఖ్య లక్ష్యంగా ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తా

- ఓట్లు వేసి వార్డు సభ్యుడిగా అత్యధిక మెజార్టీతో గెలిపిం చిన ప్రజలకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు
- చిలపల్లి గ్రామ 8వ వార్డ్ సభ్యుడు జెల్లా నాగేష్

**డిసెంబర్ 15, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రజా జ్యోతి ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండల కేంద్రంలోని చిల్లపల్లి గ్రామపంచాయతీ 8వ వార్డు సభ్యుడిగా జెల్లా నాగేష్ ఘన విజయం సాధించి 8వ సభ్యుడి స్థానాన్ని కైవాసం చేసుకున్నారు.తనకు పోటీ ఉన్న ప్రత్యర్థి అభ్యర్థి చింతపూరి గురువు పై అత్యధిక మెజార్టీతో గెలుపొందానని అన్నారు. చింతపూరి గురువుకు11 ఓట్లు వచ్చినట్లు తెలిపారు.జెల్లా నాగేష్ కు 90 ఓట్లు రావడంతో తన ప్రత్యర్థి అభ్యర్థి పై అత్యధిక మెజార్టీతో గెలిచినట్లు తెలిపారు. అనంతరం వారు గెలిపించిన వార్డు ప్రజలకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో అత్యధిక ఓట్లతో గెలిపించి గ్రామ ప్రజలకు సేవలు అందించే అవకాశం కల్పించారని అన్నారు. 8వ వార్డ్ సభ్యుడు జెల్లా నాగేష్ మాట్లాడుతూ..నన్ను నమ్మి నాపై విశ్వాసంతో గెలిపించి న చీలపల్లి గ్రామ 8వ వార్డ్ ప్రజల తో పాటు గ్రామ ప్రజలకు అండగా తోడుగా,ధైర్యంగా ఉండి అను నిత్యం అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని అన్నారు. వార్డులో స్ట్రీట్ లైట్లు కల్పిస్తానని, డ్రైనేజీల సమస్యను పరిష్కరించి పిసి రోడ్ల సౌకర్యం కల్పిస్తానని అన్నారు. దాంతోపాటు ప్రభుత్వ



పథకాలు,పింఛన్లు,లాంటి అన్ని సమస్యల పై దృష్టి సారించి ప్రతి సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని అన్నారు.చిలపల్లి గ్రామ రూపు రేఖలు మార్చి అభివృద్ధి చేయడా నికి ప్రజల సలహాలు సూచనలు తీసుకొని గ్రామ వార్డుల అభివృద్ధి చేయడానికి శక్తి వంచనగా పని చేసి చిలపల్లి గ్రామఅభివృద్ధే ముఖ్యలక్ష్యంగా పారదర్శకతతో, జవాబుదారీ తనంతో నిస్వార్థంగా గ్రామ అభివృద్ధే లక్ష్యంగా ప్రజలకు అండగా ఉండి సేవలు అందిస్తా నని అన్నారు.ఓటు వేసి గెలిపించి చిన ప్రజల రుణం తీర్చుకుంటాన ని అన్నారు.

# నూరు శాతం ఉత్పత్తి సాధించిన కేకే 5 గని

**మందమర్రి, డిసెంబర్ 15(ప్రజాజ్యోతి):** మందమర్రి 56 వ రక్షణ వారోత్సవాలలో భాగంగా తనిఖీ బృందం సభ్యులైన సేఫ్టీ కమిటీ కన్వీనర్ ఆర్. విజయ ప్రసాద్, జి.ఎం (ఎం ఎస్) కార్పొరేట్, మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ కేకే5 గనిని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విజయ్ ప్రసాద్ మాట్లాడుతూ సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి రక్షణలో భాగస్వామి కావాలని అన్నారు.




అధికారులు ఇచ్చిన సేఫ్టీ ఆపరేషన్ ప్రొసీజర్స్ ను తప్పనిసరిగా పాటించాలని, దీనివల్ల ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఉంటాయని, తద్వార సంస్థకి, దేశ భవిష్యత్తుకి మంచి పేరు వస్తుందని అన్నారు. సంస్థ మనుగడ ఉండాలి అంటే వందశాతం పని గంటలను ప్రతి ఉద్యోగి సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఏరియా జిఎం ఎన్. రాధాకృష్ణ మాట్లాడుతూ రక్షణ కోసం ఉద్యోగులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చేసిన రక్షణ పరికరాలను పనిముట్లను వాడాలని, రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని అన్నారు. అందుకు ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని అన్నారు. ప్రతి ఉద్యోగి ఆరోగ్యంగా ఉన్నప్పుడే సంస్థ బాగుంటుంది అని, మంచి ఆహారపు అలవాట్లను ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని అన్నారు. సింగరేణి సంస్థ యొక్క లక్ష్యం రక్షణతో కూడిన ఉత్పత్తి అన్నారు. కె.కె%-%5 గని 100% ఉత్పత్తిని సాధించి ఏరియాలోనే మొదటి స్థానంలో ఉందని అన్నారు. ఈ ఉత్పత్తి సాధించడంలో కృషి చేసిన అందరిని అభినందించారు. ఇదే ఒరవడితో పనిచేస్తూ అందరికీ ఆదర్శంగా ఉండాలని అన్నారు. నూతనంగా ఉద్యోగంలో చేరిన వారందరు సీనియర్ ఉద్యోగుల యొక్క సూచనలు సలహాలు అడిగి తెలుసుకొని, రక్షణ సూత్రాలను విధి నిర్వహణలో తప్పక పాటించాలని అన్నారు. గనిలో అనుకోకుండా ప్రమాదాలకు ఉద్యోగి గురైనప్పుడు ఉద్యోగికి అందించే (ఫస్ట్ ఎయిడ్) ప్రథమ చికిత్స గురించి ఉద్యోగులకు అర్థమయ్యే రీతిలో ఫస్ట్ ఎయిడ్ మెంబెర్స్ ఉద్యోగులకు వివరించారు. అనంతరం కమ్యూనికేషన్ సెల్ మందమర్రి ఏరియా వారిచే రక్షణ జాగ్రత్తల గురించి వివరిస్తూ ఉద్యోగులకు అర్థమయ్యే రీతిలో లఘు నాటిక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం జి.ఎల్ ప్రసాద్, ఏ.ఐ.టీ.యూ.సీ మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ భూ శంకరయ్య, సేఫ్టీ కమిటీ సభ్యులు బి రవీందర్, డీజీఎం, డి.ఐ.ఆర్ (ఓ.పి, ఎస్.శివ శంకర్, డివై, ఎస్ ఈ (ఈ%డ% ఎం), పర్చేస్ డిపార్ట్మెంట్ కార్పొరేట్, శైలేంద్ర కుమార్, ఎస్ ఎస్ ఓ, జి.ఎం భూపాలపల్లి, ఎల్ రమేష్, జూనియర్ ఎస్.ఓ, ఏ.ఎల్. పి మైన్, వి. మహేంద్ర నాథ్, అడిషనల్ మేనేజర్ ఆర్ అండ్ డి కార్పొరేట్, టీ పోషమల్లు, డాక్టర్ ఎ ఎం ఎస్ రాధాకృష్ణ, మెడికల్ సూపరింటెండెంట్ ఏరియా హాస్పిటల్ భూపాలపల్లి ఏరియా, పుట్ట రాజ లింగయ్య, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ మైనింగ్, దేవులపల్లి శ్రీనివాస్, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ ఎలక్ట్రికల్, సజ్జనపు కిరణ్, వర్క్ మై ఇన్స్పెక్టర్ మెకానికల్, శంభునాథ్ పాండే కేకే%-%5 గని మేనేజర్, సిహెచ్ రమేష్, సేఫ్టీ ఆఫీసర్, రవళి, సంక్షేమ అధికారిని ఉద్యోగులు పాల్గొన్నారు.

# అధికార పార్టీ నాయకుల తీరుపై పెరుగుతున్న వ్యతిరేకత

**చెన్నూరు డిసెంబర్ 15(ప్రజాజ్యోతి):** గత పాలకుల తీరుతో విసిగి గ్రామమంతా ఏకమైన ఉదంతం కోటపల్లి మండలంలో చోటు చేసుకుంది. మారుమూల ప్రాంతమైన సిర్సా గ్రామంలో గత ఇరవై ఏళ్లుగా అగ్రవర్ణ కులం మాటున ఓ అధికారపార్టీ బడా నేత వారిని అణచివేతకు గురి చేస్తూ గ్రామంలో పెత్తనం చెలాయిస్తున్నాడని పేర్కొంటూ గ్రామస్తులు సోమవారం రోజున భారీ ర్యాలీ నిర్వహిస్తూ, గ్రామ సర్పంచ్ ఎన్నికల బరిలో నిలిచిన స్వాతంత్ర అభ్యర్థి గొడిశెల పోసక్కకు మద్దతుగా నిలుస్తున్నట్లు



ప్రకటించారు. స్వాతంత్ర్యం వచ్చి 78ఏళ్ళు దాటినా నేటికీ తమ గ్రామంలో దొరల పాలనే సాగుతుందని, తమ గ్రామానికి వస్తున్న నిధులను దోచుకుంటూ గ్రామాన్ని అభివృద్ధికి నోచుకోకుండా చేస్తున్నారని, అభివృద్ధిపై ప్రశ్నించిన వారిపై దాడులకు పాల్పడడం వంటి అధికారపార్టీ నేత చేష్టలతో విసిగి నేడు గ్రామ సర్పంచ్ స్వాతంత్ర అభ్యర్థి గొడిశెల పోసక్కకు మద్దతుగా నిలుస్తున్నట్లు గ్రామస్తులు పేర్కొన్నారు.

# వందశాతం పోలింగ్ నమోదు లక్ష్యం

- జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 14, (ప్రజా జ్యోతి):** మూడవ విడత గ్రామపంచాయితీ ఎన్నికల్లో వందశాతం పోలింగ్ నమోదు లక్ష్యంగా అ ధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి గూగుల్ మీట్ ద్వారా మూడవ విడత గ్రామపంచా యితీ ఎన్నికల పోలింగ్ సామా గ్రి డిస్ట్రిబ్యూషన్, పోలింగ్, కౌం టింగ్ నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ బోథ్, సోనాల, బజార్హత్నూర్, నేరడి గొండ, గుడిహత్నూర్, తలమ డుగు మండలాల్లోని గ్రామాల్లో వందశాతం పోలింగ్ సాధిం చేందుకు అవగాహన కార్యక్ర మాలు విస్తృతంగా చేపట్టాలని తెలిపారు. ఓటర్ స్లిప్‌లతో పా టు 18 రకాల ఫోటో గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి తీసుకెళ్లి ఓటు హక్కు వినియోగించు కోవచ్చని గ్రామాల్లో టామ్ టా మ్ ద్వారా ప్రచారం నిర్వహిం చాలని సూచించారు. ఓటర్ స్లిప్‌ల పంపిణీ వందశాతం పూ ర్తయ్యేలా చర్యలు తీసుకోవా ల ని ఎంపీడీఓలు, తహసీల్దార్ల ను ఆదేశించారు. వార్డు వారీ గా ఎలక్టోరల్ జాబితాను బి ఎ ల్ ఓల వద్ద ఉంచాలని, సహా య క కేంద్రాల ద్వారా ఓటర్లకు పోలింగ్ కేంద్రం, వార్డు, సీరియ ల్ నంబర్ వివరాలు అందించా లని తెలిపారు. వయోవృద్ధు లు, దివ్యాంగుల సౌకర్యార్థం ప్ర తి పోలింగ్ కేంద్రంలో వీల్‌చైర్లు, అవసరమైన ఆటో సదుపా యాలు కల్పించాలని సూచిం చారు. సమస్యాత్మక గ్రామ పం చాయితీలపై ప్రత్యేక దృష్టి సా రించి తగిన భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు. పోలింగ్ సా మాగ్రిని రిటర్నింగ్, ప్రెసిడింగ్ అధికారులు పూర్తిగా పరిశీలిం చుకుని పోలింగ్ కేంద్రాలకు వె ళ్లాలని, పోలింగ్ నమోదు వివ రాలను నిర్ణీత సమయంలో టి-పోల్ పోర్టల్‌లో నమోదు చేయాలని తెలిపారు. సిబ్బం దికి భోజనం, మౌలిక సదుపా యాలు కల్పించడంతో పాటు కౌంటింగ్ ప్రక్రియను పారదర్శ కంగా, ప్రశాంత వాతావరణం లో నిర్వహించాలని ఆదేశించా రు. ఈ గూగుల్ మీట్‌లో అద నపు కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్, డిపిఓ రమేష్, ఆర్డీ ఓ స్రవంతి, డీఎల్పీవో ఫణిం దర్, మాస్టర్ ట్రైనర్లు, తహసీ ల్దార్లు, ఎంపీడీఓలు, జోనల్, సెక్టర్, ప్రత్యేక అధికారులు త దితరులు పాల్గొన్నారు.



# రెండేళ్లుగా కాంగ్రెస్ అవినీతి పాలన

**మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్**



**చెన్నూర్ డిసెంబర్ 15(ప్రజాజ్యోతి):** ఆరు గ్యారంటీల అమలును మరిచి రెండేళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి పాలన సాగిస్తుందని బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆరోపించారు. సోమవారం రోజున చెన్నూరు పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్థానిక ఎన్నికల ఫలితాలను ఉద్దేశిస్తూ ఆయన మాట్లాడారు. రెండు విడతల్లో నిర్వహించిన స్థానిక ఎన్నికల్లో గ్రామీణ ప్రాంతాల ప్రజలు కాంగ్రెస్ పార్టీపై తీవ్ర వ్యతిరేకత చూపిస్తూ బీఆర్ఎస్ పార్టీపై ప్రజలు అభిమానాన్ని వ్యక్తం చేస్తూ తమ అభ్యర్థులను భారీ మెజారిటీలతో గెలిపిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. రెండు రోజుల్లో నిర్వహించనున్న మూడవ విడత స్థానిక ఎన్నికల్లోనూ భారీ మెజారిటీతో బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను, వార్డు మెంబర్లను గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మహిళలకు ఫ్రీ బస్ సౌకర్యాన్ని కల్పించినట్లే కల్పించి మరోపక్క బస్సు చార్జీలు పెంపుతో పురుషుల వద్ద దోపిడీ చేస్తున్నారని, ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పార్టీకి పట్టం కడతారని ఆశాభావం వ్యక్తం చేస్తూ అందుకు గ్రామాల్లోని ప్రజలందరూ బిఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలిపి సహకరించాలని ఆయన కోరారు. చెన్నూరు ఎమ్మెల్యేగా గెలిచిన వివేక్ వెంకట స్వామి ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన మాటలను మర్చిపోయారని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అంటూ అబద్దాలను ప్రచారం చేసి ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వచ్చినట్లే వివేక్ వెంకటస్వామి అబద్ధపు హామీలతో గెలిచిన తర్వాత తాను ఇచ్చిన హామీని మర్చిపోయాడని, వివేక్ వెంకటస్వామి హయాంలో చెన్నూరు నియోజకవర్గంలో అభివృద్ధి పడకేసిందంటూ ఆయన ఎద్దేవా చేశాడు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఎన్నో అభివృద్ధి పరుగులు తీశాయని, చెన్నూరు పట్టణంలో ముఖ్యంగా వంద పడకల ఆసుపత్రి, వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్, మినీ స్టేడియం, మినీ ట్యాంక్ బండ్, మహిళా భవనం, అలాగే చెన్నూరు పట్టణంలోని అన్ని వార్డులలో సీసీ రోడ్లు, నాలాలు, మిషన్ భగీరథ త్రాగునీరు వంటి పనులు ఎక్కడికి అక్కడ నిలిచిపోయేలా వివక్షతో వివేక్ చేస్తున్నాడంటూ ఆయన మండిపడ్డారు. చెన్నూరు పట్టణంలోని నిలిపివేసిన అభివృద్ధి పనులు పూర్తిస్థాయిలో చేయకపోతే త్వరలోనే పార్టీ నాయకులు, కార్యకర్తలతో పెద్ద ఎత్తున మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. అలాగే గోదావరి, ప్రాణహిత ముంపు ప్రాంతాల ప్రజలకు ఇచ్చిన హామీలని మర్చిపోయారని, ముఖ్యంగా అన్నారం, సుందిళ్ల బ్యారేజీ బ్యాక్ వాటర్ వల్ల ప్రతి ఏటా వేలాది ఎకరాల్లో పంట నష్టం జరిగిందని, ఇప్పటివరకు వాటికి కనీసం నష్టపరిహారం చెల్లించలేదని, ప్రత్యామ్నాయం చూపించలేదని సుమన్ మండిపడ్డారు. అన్నారం, సుందిళ్ల బ్యారేజ్ ల వద్ద గోదావరి నదిపై వరద నీరు రాకుండా చుట్టూ కరకట్ట కట్టి కడతామని చెప్పి మంత్రి వివేక్ మరిచిపోయారని, ముంపుకు గురైన పంటలకు నష్టపరిహారం చెల్లించడం లేదని పేర్కొన్నారు. రైతులకు ఇచ్చిన హామీని నెరవేర్చకపోతే త్వరలోనే ముంపు ప్రాంతాల గ్రామాలలో పెద్ద ఎత్తున పాదయాత్ర నిర్వహించి రైతులకు అండగా నిలుస్తామని బాల్క సుమన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు రాజా రమేష్, రాంలాల్ గిల్డా, మోతె తిరుపతి, మంత్రి బాపు, కొప్పుల రవీందర్, బోగే భారతి, ఎనగందుల ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి



**బాసర డిసెంబర్ 15 ప్రజాజ్యోతి :** నిర్మల్ జిల్లా బాసర మండలంలో కాంగ్రెస్ పార్టీ తరపున గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మామ్మాయి రమేష్‌తో పాటు వార్డు సభ్యులుగా ఎన్నికల బరిలో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోస్లే నారాయణరావు పటేల్, మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల చారి ప్రజలను కోరారు. సోమవారం బాసరలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎన్నికల సంఘం కేటాయించిన పేస్టు గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేదల అభివృద్ధి, సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ మాట నిలబెట్టుకున్నారని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్ సరఫరా, రేషన్ కార్డు దారులకు ఉచిత సన్న బియ్యం పంపిణీ వంటి సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి మాత్రమే దక్కుతుందన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపట్టడం ద్వారా గృహ కలలను సాకారం చేస్తోందని చెప్పారు. అదేవిధంగా బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ అభివృద్ధి మాస్టర్ ప్లాన్ కోసం ప్రభుత్వం రూ.190 కోట్ల నిధులు మంజూరు చేసిందని తెలిపారు. గత పదేళ్లుగా టీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. డ్రైనేజీలు, సీసీ రోడ్లు లేక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. బాసర ట్రిపుల్ ఐటీ కళాశాలతో పాటు ఆలయంలో స్థానిక యువతి, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. లిఫ్ట్ ఇరిగేషన్‌కు రూ.10 కోట్ల నిధులు మంజూరు చేశామని పేర్కొన్నారు. తాము రాజకీయాల్లో గత 35 సంవత్సరాలుగా సేవలందిస్తూ సర్పంచ్, ఎంపీటీసీగా పనిచేసిన సమయంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని గుర్తు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. అమ్మవారి సాక్షిగా చెబుతున్నామని, బాసర గ్రామ అభివృద్ధితో పాటు దేవాలయ పునర్నిర్మాణం కూడా చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# గురుకుల విద్యార్థుల విజ్ఞాన యాత్ర

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 15 (ప్రజాజ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినిలు ఉట్నూరులోని పట్టు పరిశ్రమ కేంద్రం, ఐటీడీఏ ఉద్యాన నర్సరీలను సోమవారం తమ విజ్ఞాన యాత్రలో భాగంగా సందర్శించారు. ముందుగా పట్టు పరిశ్రమ కేంద్రాన్ని సందర్శించిన విద్యార్థులకు ఐటిడిఏ ఉద్యాన అధికారి సందీప్ కుమార్ వివిధ రకాల మల్బరీ తోటల పెంపకం, పట్టుపురుగుల పెంపకం పై అవగాహన కల్పించారు. రీలింగ్ యూనిట్ ని సందర్శించారు. పట్టుపురుగుల పెంపకం వలన రైతులకు కలిగే ప్రయోజనాలను వివరించారు.తదుపరి ఐటీడీఏ ఉద్యాన నర్సరీని సందర్శించిన విద్యార్థినులకు ఐటిడిఏ లోని వివిధ రకాల పండ్ల తోటల పెంపకం, సాగు విధానాలు, మొక్కలు తయారు చేసే విధానాలు, అంట్లు కట్టే విధానాలు వివరించారు. రైతులకు నాణ్యమైన మొక్కల యొక్క ఆవశ్యకతను తెలిపారు. క్షేత్ర స్థాయిలో రైతులకు ఉపయోగపడే విషయాల పట్ల అవగాహన కల్పించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ వివిధ రకాల పండ్ల తోటల గురించి తెలుసుకుంటూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. మనం తినే ఆహారాన్ని, రైతులను గౌరవించాలని, రైతులు ఆరుగాలం కష్టపడితేనే మనకు ఆహారం లభిస్తుందని, రైతుల గొప్పతనాన్ని అందరూ తెలుసుకోవాలని అన్నారు. రోజువారి ఆహారంలో పండ్లు కూరగాయల పాత్ర చాలా ప్రాముఖ్యమైనదని ఆరోగ్య సంరక్షణలో పండ్లు, కూరగాయలు ఆకుకూరలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. మామిడి, జామ, నిమ్మ, మునగ, సపోటా తోటల్లో తిరుగుతూ విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల అధ్యాపకులు కీర్తన, అఖిల, దివ్య, ఉద్యాన సిబ్బంది అర్పిత, హిమబిందు, 30 మంది విద్యార్థినులు పాల్గొన్నారు.

# అవకాశం ఇస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తా.

**కిరుగుల్ బి గ్రామ సర్పంచ్ అభ్యర్థి పెదకొండ్రు రజిని సుధాకర్ రెడ్డి**

**బాసర డిసెంబర్ 15 (ప్రజా జ్యోతి) :** ఈనెల 17న జరుగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో కీరుగుల్ బి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నాకు సంపూర్ణ మద్దతు ప్రకటించి గ్రామ అభివృద్ధికి సహకరించాలని సర్పంచ్ అభ్యర్థి పెద్ద కొండ్రు రజిని సుధాకర్ రెడ్డి గ్రామ ఓటర్లను అభ్యర్థించారు. తమ గుర్తు కత్తెర గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించినట్లయితే కిరుగుల్ బి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలిపారు. సర్పంచ్ గా విజయం సాధించిన వెంటనే పూర్తి సమయాన్ని గ్రామ అభివృద్ధి కోసం కేటాయిస్తానని పేర్కొన్నారు. ప్రజల కనీస అవసరాలైన త్రాగునీరు డ్రైనేజీ వ్యవస్థ రోడ్లు వీధిలైట్లు ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షిస్తానని తెలిపారు. మీ అమూల్యమైన ఓటును నా యొక్క కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీ తో గెలిపించాలని గ్రామ ప్రజలను ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.



# కేంద్రం నుండి ప్రత్యేక నిధుల తో పంచాయతీల అభివృద్ధికి కృషి

**నూతన సర్పంచ్ లను అభినం దించిన ఎమ్మెల్యే పా యల్ శం కర్**



**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 14, (ప్రజా జ్యోతి):** బీజేపీ రాష్ట్ర నాయకుల సహా కారంతో కేంద్రం నుండి ప్రత్యేక నిధులను తెప్పించి జిల్లాలోని గ్రామ పంచాయతీల అభివృద్ధి కి తన వంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. రెండో విడత పంచా యితీ ఎన్నిక ల్లో బీజేపీ బలప రిచిన అభ్యర్థులు 54 మంది గెలుపొందడంతో సోమవారం వారిని ఎమ్మెల్యే క్యాంపు కా ర్యాలయంలో శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ గ్రామీణ ప్రాంత ప్ర జలు బీజేపీ బలపరిచిన అభ్య ర్థులను ఆశీర్వదించి, పెద్ద ఎ త్తున సర్పంచులుగా గెలిపించి నందుకు ప్రజలకు ప్రత్యేక కృత జ్ఞతలు తెలిపారు. గెలిచిన స ర్పంచ్ లు ఎలాంటి తార త మ్యాలు లేకుండా పంచాయతీ పరిధిలోని ప్రజలందరి అభివృ ద్ధికి, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. పంచాయితీ ఎన్నికలను స్పో ర్తిగా తీసుకొని రాబోయే జడ్పి టిసి, ఎంపిటిసి, కౌన్సిలర్ ఎన్ని కల్లో సైతం ప్రజలందరూ బిజెపి అభ్యర్థులను బల పరచాలని పిలుపునిచ్చారు. ఓడిన అభ్య ర్థులు సైతం ఎలాంటి అధైర్యా నికి గురికా వద్దని ప్రజాసేవలో ఉండాలని సూచించారు. గెలు పు కోసం రాత్రింబగళ్ళు కష్ట ప డ్డ బిజెపి పార్టీ నాయకులు, కా ర్యకర్తలకు ఆయన ప్రత్యేక కృ తజ్ఞతలు తెలిపారు. కేంద్రం నుండి గ్రామీణ ప్రాంతాల అభి వృద్ధికి 3 వేల కోట్ల రూపాయ లు మంజూరు కానున్నాయని తెలిపారు. అధికార పార్టీ ఒత్తి ళ్లు ఉన్నప్పటికీ, కొన్నిచోట్ల బీ ఆర్ఎస్, కాంగ్రెస్ ఇద్దరు కుమ్మ క్కైనప్పటికీ ప్రజలు బిజెపి బల పరిచిన అభ్యర్థులను ఆశీర్వ దించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయ కులు, దయాకర్, సంతోష్, కా ర్తీక్, సన్నీ, జోగు రవి, దినేష్ మటోలియా, లాలా మున్నా, దత్తు,పాల్గొన్నారు.

# బస్సు ప్రయాణంలో పాస్ పోర్ట్ కోల్పోయిన యువకుడు


**దొరికిన వారు అందిస్తే తగిన పారితోషికం ప్రకటించిన బాధితుడు**



**కడెం, డిసెంబర్ 15(ప్రజా జ్యోతి):** మండలం లోని లింగాపూర్ గ్రా మానికి చెందిన బీరుకూరి నరేష్ తన పాస్ పోర్ట్ ను బస్ లో ప్రయాణిస్తుండగా కోల్పోయాడు. బాధితుడు తెలిపిన వివ రాల ప్రకారం గత నవంబర్ 1 వ తారీకు న బీరుకూరి నరేష్ తన పని నిమిత్తం ఇంటి నుం డి బయలుదేరి వెళ్ళి కడెం నుండి ఖానాపూర్ కు బస్ లో వెళు తున్న సమయంలో మార్గ మధ్యలో తన %ా%1231630 నెంబర్ గల ఒరిజినల్ పాస్ పోర్ట్ కోల్పోవడం జరిగిందని తెలిపా రు. పాస్ పోర్ట్ కోల్పోయిన నా టి నుండి నేటి వరకు ఎంత వెతికినా దొరకలేదని, ఎవరికైనా దొరికితే సంబంధిత చిరు నామాకు అందించాలని వారికి తగిన పారితోషికం ఇవ్వడా నికి సిద్ధంగా ఉన్నామని అన్నా డు. సోషల్ మీడియా తదితర వాటిలో ప్రసారం చేసిన కూడా కోల్పోయిన పాస్పోర్ట్ దొరకడం లేదు అని ఆవేదన వ్యక్తం చే శాడు. పాస్ పోర్ట్ అధికారులు స్పందించి మరో కొత్త పాస్పోర్ట్ ఇప్పించాలని,బీరుకూరి నరేష్ అధికారులను కోరారు.

# అనుమతుల వెనుక.. అక్రమాలు!

సదరు భవనానికి ఎలాం బ్యాక్ లేకున్నా.. కార్పొరేషన్ అధికారులను మాత్రం అంతర్గతంగా సెట్ చేసుకొని ఈ భాఈ సొత్తూ ఎమ్మార్వో కార్యాలయం కార్యాలయం ఎదుటనే ఈ అక్రమ నిర్మాణం కొనసాగుతున్నప్పటికీ బల్దియా అధికారులు ఏ మాత్రం పట్టించుకోక పోవడం కవంసించర్లగ్గ విషయం అయితే కార్పొరేషన్ రాను మతులను గాలికీ పదిలేయడంతోనే ఎత్తైతే డ్రైనేజ్ నాబాను ఆక్రమించడం ఇప్పుడు మరొక ఎత్తు అయినా.. కంటినీ పక్కన పెట్టి చిన మేరకు తృణమో.. ఫలియో– అందుకొని భవనాన్ని చూడనట్లుగా వదిలేశారని పరిచేస్తున్నారనే విమర్శలు రూడా వ్యక్తం అవుతున్నాయి. పూర్తి వివరాల్లోకి వెళితే...ఎమంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో పట్టణ ప్రణాళిక విలా యేస్తోంది. ప్రధానం –పాలంటే అమ్యామ్యాల వెంటే పరుగులు తప్ప ఆక్రమం నిర్మాతల వ్యాస్ విభాగానికి లేడిన సమస్యలు భారీ ఎత్తున వెల్లు వెత్తుతున్నాయి. జిల్లా కేంద్రంలోని తహసిల్దార్ కార్యాల ఎదుల లక్షణంగా హళ అంతస్తుల భవనం నిర్మాణం చూడడంతోనే అధికారులు పరిపెట్టుకోవడం గమనార్హం. సాధారణంగా మండల కేంద్ర మైనమున్నదల్ కు క్సొరేషన్ పరిధిలోనైనా నూతన నిర్మాణాలు చేపట్టే సమయంలో సంబంధించిన ప్రణాళిక విభాగం కారుటకు దరఖాస్తు చేయాల్సి ఉంటుంది. అడిగా. ఇక కార్పొరేషన్ కమిషనర్ టౌన్ ప్లానింగ్ రంగు. అంటింక్టరు అధికారులు వ్యవహరిస్తుంటారని అభిప్రాయాలు ఉన్నాయి. సణంలో జరుగుతున్న నూతన బిల్డింగులకు విషయమై అధికారికంగా సమాచారం కావాలని అడిగిన పక్షుల తోంతర్యాద ఇస్తాయి అంటూకే హేళనగా సమాధానం చెప్పడం తన నివాజుగా మార్చుకున్నా రు మంచిర్యాం మున్సిపల్ కమిషనర్ టిసులు ఎక్కడికెక్కలు చంకంగా ఈ ఇద్దరు ఆశ్రమాలు, ఆశ్రమ నిర్మాణాలు జోరుగా సాగుతుంటే తనకేమీ పట్టనట్టు అది తన కాల్పొరేషనే కాదన్నట్లు వ్యవహరిస్తూ. దేనికి కోసం అర్థలు రాస్తున్నారని పట్టణ స్థూల నుండి విముక్కలు వ్యక్తం అవుతున్నాయి. ఏ భవనం గురిటదైనా గురిటదైనా ఏ సమాచార హక్కు చట్టం కింద అడగండి. సమాధానం ఇస్తాం అంటూ చెబు తున్న నిర్వాకు ఆ కమిషన్, టిసి వెల్లతోంది. రేషన్ పరిధిలో కమిషనర్ వ్యవహార శైలి ఇలా ఉంటే.. ఇ శటౌన్ ప్లానింగ్ విధానం మరొక దారి అన్నట్లు ఉంటుంది. ఈ విభాగం అధికారులు ఏనాడూ కూడా పారదర్శకంగా, అంత భావంతో విధులు నిర్వర్తించిన పాపాన పోలేదని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఏక్షణం. ఎప్పుడు చూసినా ఈ విభాగల సూర్పు పక్కనాడులు పట్టినట్లు అంటుందని ఎవర్యులు ఉన్నా. 03. తన కళ్ళ ఎదుట ఒకే భవన నిర్మాణం జరుగుతోంటే.. ఆది దౌర్భాగ్యపు స్థితిలో పట్టు కాళిక విభాగం తననని చాలా నుండి పడుతుంటారు.



# కేంద్ర ప్రభుత్వం నిధులతో ఆదిలాబాద్ ను అన్ని రంగాల్లో అ భివృద్ధి చేస్తాం

**ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్**

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 14, (ప్రజా జ్యోతి):** వెనుకబడిన ఆదిలాబాద్ పట్ట ణం ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతుందని, మరిన్ని కేంద్రం నిధులతో ఆదిలాబాద్ పట్ట ణాన్ని సర్వాంగ సుందరంగా తీ ర్చిదిద్దేందుకు చర్యలు చేపట్ట డం జరుగుతుందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఆది లాబాద్ లోని దస్నాపూర్ మై దానం నుండి ఇండ స్ట్రియల్ ఏరియా వైపుకు వెళ్లే రోడ్డు ని ర్మాణ పనులను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సం దర్భంగా ఎమ్మెల్యే పాయల్ శం కర్ మాట్లాడుతూ ఇప్పటికే 11 కోట్ల రూపాయలతో వివిధ అ భివృద్ధి పనులు కొన సాగుతు న్నాయన్నారు. అమృత పథ కం కింద 300 కోట్ల రూపాయ లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ప నులకు ఇప్పటికే ఆమోదం ల భించిందని, మరో 600 ఓట్ల రూపాయల అభివృద్ధి పను లకు ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. మున్సిపాలి టీలో విలీన మైన వివిధ గ్రామా లు, వార్డుల అభివృద్ధి కోసం చర్యలు చేపట్టడం జరుగు తుందన్నారు. ఆదిలాబాద్ అ భివృద్ధి కోసం ఎయిర్పోర్ట్ కు తీ సుకురావడం జరుగు తోందని, అదేవిధంగా ఆదిలాబాద్ టు ఆర్మూర్ రైల్వే లైన్ పనులు సై తం త్వరలో ప్రారంభించడం జ రుగుతుందని తెలిపారు. పలు వురు బిజెపి నాయకులు, భర త్, సంతోష్, నగేష్, జోగు రవి, సంతోష్, దాము, భీంసేన్ రెడ్డి, సాయి, శివ, సచిన్, కార్తీక్, స న్నీ తదితరులు పాల్గొన్నారు.

# చామనపల్లిలో పవన సుత ఫర్నిచర్ షాప్ ను తనిఖీ చేసిన ఫారెస్ట్ అధికారులు

**లక్ష్మణ చాంద, డిసెంబర్ 15 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని చామన పల్లి గ్రామంలో సోమవారం రోజున చామన పల్లి గ్రామానికి చెందిన సోక్కాల రమణాచారి పవన సుత ఫర్నిచర్ షాపులో దిమ్మదుర్తి రేంజ్ అటవీశాఖ అధికారులు అకస్మాత్తుగా తనిఖీలను నిర్వహించారు. ఈ తనిఖీలో అక్రమంగా దొంగ చాటుగా చేర వేసిన కలప లేదని ప్రభుత్వం నుండి కొనుగోలు చేసి పర్మిట్ ఉన్న కలపనే ఫర్నిచర్ షాపులో వాడు తున్నారని దిమ్మదుర్తి రేంజ్ అధికారి ఎఫ్.ఎస్.ఓ. శ్రీనివాస్ తెలిపారు. ఈ తనిఖీలో అటవీ సిబ్బంది అన్నపూర్ణ, స్వాతి, సుజాత జాఫర్ తదితరులు ఉన్నారు.

